జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 6 సంచిక 330 | హైదరాబాద్, ఫిబ్రవరి 20 సోమవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

## సాయన్న పార్థివదేహానికి నివాళులర్పించిన సీఎం కేసీఆర్

హైదరాబాద్ : సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే జీ సాయన్న ఆరోగ్య సమస్యలతో ఆదివారం కన్నుమూశారు. ఈ నెల 16న అస్వస్థతకు గురైన ఆయనను కుటుంబీ సభ్యులు యశోద ఆసుపత్రికి తరలించారు. కిడ్నీ, గుండె సంబంధిత సమస్యలతో



బాధపడుతున్నారు. ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తుండగా.. ఇవాళ 1.50 గంట సమయంలో తుదిశ్వాస విడిచారు. కార్డియాక్ అరెస్ట్‌తో రావడంతో గుండె ఆగిపోవడంతో మృతి చెందినట్లు ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి.

(మిగతా 2లో..)

# తెలంగాణ కులగణన వివరాలివ్వండి..

# ప్రధానికి బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం లేఖ

హైదరాబాద్ : సామాజిక, ఆర్థిక కులగణన- 2011లోని తెలంగాణ బీసీల వివరాలను అందజేయాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు ఆదివారం లేఖను రాశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం తొలిసారిగా 2011లో అప్పటి యూపీఏ ప్రభుత్వం రూ.4,894కోట్లను వెచ్చించి నాలుగేళ్లకుపైగా సమయం తీసుకుని దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించిందని తెలిపారు. 2015లో ఈ గణన వివరాలను పూర్తిస్థాయిలో బహిర్గతం చేయకుండా దేశంలో



నాటికి 52శాతం మాత్రమే బీసీలు ఉన్నారని కేంద్రం ప్రకటించిందని వెల్లడించారు.

అటు తర్వాత ఆ కులగణన నివేదికలో తప్పులు దొర్లాయని చెబుతూ మొత్తంగా ఆ రిపోర్టు ఇప్పటివరకు బహిర్గతం చేయలేదని, ఇది దారుణమన్నారు. కేంద్రం అధికారికంగా కులగణన వివరాలను అందిస్తే తెలంగాణ రాష్ట్రంలో అన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా, స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను కచ్చితంగా నిర్ణయించుకోవడానికి ఎంతగానో దోహదపడతాయని వివరించారు. 2011నాటి సామాజిక, ఆర్థిక కులగణన వివరాల్లో ఏవైనా తప్పులు దొర్లి ఉంటే, లోపాలను సరిదిద్ది అన్ని రాష్ట్రాలకు అందిస్తే బీసీలకు ఎంతగానో మేలు జరుగుతుందని వివరించారు.

కానీ, అలా కాకుండా కేంద్రం ప్రభుత్వం బీసీ వ్యతిరేక వైఖరిని అవలంభిస్తుందని ఆరోపించారు. మహారాష్ట్ర విషయంలో కులగణనలో ఎక్కువగా తప్పులు దొర్లాయని కేంద్రం గతంలో స్పష్టం చేసిందని, అలాగే ఇంకా ఏఏ రాష్ట్రాల్లో తప్పులున్నాయో స్పష్టం చేయలేదని వెల్లడించారు. గతంలో కేంద్రం విజ్ఞప్తి మేరకు కొన్ని రాష్ట్రాలు తమ రాష్ట్రాల నివేదికలోని వివరాలను తప్పులను సరిదిద్ది కేంద్రానికి నివేదించాయని గుర్తుచేశారు.

తెలంగాణ రాష్ట్రం విషయంలో మాత్రం ఎలాంటి తప్పులు దొర్లినట్లు కేంద్రం ధ్రువీకరించిన దాఖలాలు లేవని, తిరిగి కులగణన చేసే ఉద్దేశం లేదని ఇప్పటికే కేంద్రం స్పష్టం చేసిన నేపథ్యంలో తెలంగాణ కులగణన వివరాలను అందించాలని విజ్ఞప్తి చేశారు.

ఇప్పటికే సుప్రీంకోర్టు పరిమాణాత్మక సమాచారంతో బీసీ రిజర్వేషన్ల శాతాన్ని స్థిరీకరించుకుని, స్థానిక సంస్థలతో ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించిందని గుర్తుచేశారు. ఇకనైనా కులగణన వివరాలను అందజేయాలని ప్రధాని మోదీకి బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం విజ్ఞప్తి చేశారు.

## ఎస్సీల వర్గీకరణలో నెంబర్ వన్ దోషి బీజేపీ : మంద కృష్ణ మాదిగ

హైదరాబాద్, ఫిబ్రవరి 19ఎస్సీ వర్గీకరణ కోసం బీజేపీ చేసిన మోసానికి నిరసనగా మార్చి 15న రెండు తెలుగు రాష్ట్రాల జాతీయ రహదారులను దిగ్బంధించుతాం చేస్తామని మందకృష్ణ మాదిగ అన్నారు. హనుమకొండ హరిత హోటల్ లో మంద కృష్ణ మాదిగ మీడియాతో మాట్లాడుతూ.. ఎస్సీల వర్గీకరణ విషయంలో నెంబర్ వన్ దోషి, ఎన్నికల మ్యానిఫెస్టోలలో హామీలు ఇచ్చి మోసం చేసిన బీజేపీ



నే అన్నారు. వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి మోసం చేసి కేంద్రంలో పూర్తి మెజారిటీ ఉన్నప్పటికీ కూడా

(మిగతా 2లో..)

## ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థుల ఆందోళన

హైదరాబాద్ అంబర్ పేట్ పోలీస్ గ్రౌండ్స్?లో ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులు ఆందోళనకు దిగారు. డిజిటర్ మీటర్ ద్వారా తమ హైట్?ను తక్కువ చేసి చూపించి డిస్ క్వాలిఫై చేస్తున్నారని ఆరోపించారు. హైకోర్టు ఆదేశాల మేరకు రీ మెజర్మెంట్స్ కోసం అభ్యర్థులను.. సెలక్షన్ కమిటీ అంబర్ పేట్ పోలీస్ గ్రౌండ్స్?కు పిలిపించింది. అయితే.. గతంలో వచ్చిన హైట్ కంటే రీ మేజర్మెంట్?లో తక్కువ వచ్చిందంటూ అభ్యర్థులు ఆందోళన చేపట్టారు. మ్యాన్యువల్?గా హైట్ చెక్ చేయాలని హైకోర్టు ఆదేశాలు ఉన్నా పట్టించుకోకుండా డిజిటల్ మీటర్ తో చెక్ చేసి డిస్ క్వాలిఫై చేస్తున్నారని అభ్యర్థులు మండిపడ్డారు.




తమను మెయిన్స్ కు క్వాలిఫై చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఎన్నో ఆశలు పెట్టుకుని వచ్చిన తమను ప్రభుత్వం ఇబ్బంది పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో వచ్చిన హైట్ ఎప్పుడు ఎలా తగ్గుతుందని ప్రశ్నించారు.

## జపాన్ దీవిలోకి ఉత్తర కొరియా క్షిపణి

ఉత్తర కొరియా, జపాన్ దీవిలోకి ఇంటర్ కాంటినెంటల్ బాలిస్టిక్ మిసైల్ (%×జదీవీ%)ను ప్రయోగించింది. ఈ విషయాన్ని జపాన్ రక్షణ మంత్రిత్వ శాఖ ధ్రువీకరించింది. ఇది తమ ప్రత్యేక ఆర్థిక మండలిలోని ఒషిమా దీవికి సమీపంలో హొక్కయిడోకు 200 కిలోమీటర్ల దూరంలో పడినట్లు పేర్కొంది. ఐసీబీఎం క్లాస్ క్షిపణిని ఉత్తర కొరియా ప్రయోగించడం గత నవంబరు తర్వాత ఇదే తొలిసారి. కాగా దీన్ని 66 నిమిషాల పాటు ప్రయోగించారని జపాన్ స్పష్టం చేసింది. జనవరి ఒకటిన ఉత్తర కొరియా లాంగ్ రేంజ్ మిసైల్‌ను ప్రయోగించిందన్న జపాన్.. ఆ తర్వాత అటువంటి మిసైల్‌ను ప్రయోగించడం ఇదే మొదటిసారని తెలిపింది. ప్యాంగ్యాంగ్ (ఉత్తర కొరియా రాజధాని)లోని సునన్ ప్రాంతం



నుంచి దీనిని ప్రయోగించిందని వివరించింది.మరో ముఖ్య విషయమేమిటంటే ఈ క్షిపణి ప్రయోగాన్ని ఉత్తర కొరియా సైతం అధికారికంగా అంగీకరించింది. అణ్వాయుధాలను ప్రయోగించే సామర్థ్యాన్ని కలిగి ఉందనే ఊహాగానాల నేపథ్యంలో అమెరికా, దక్షిణ కొరియా వచ్చే వారం వాషింగ్టన్‌లో మిలిటరీ డ్రిల్స్ నిర్వహించబోతున్నాయి. అయితే ఈ రెండు దేశాలు కలిసి తమపై దాడి చేయడానికి రిహార్సల్ చేస్తున్నాయని ఉత్తర కొరియా అభిప్రాయపడుతోంది. మునుపెన్నడూ లేని స్థాయిలో గట్టి సమాధానం చెబుతామని అంతకుముందే శపథం చేసింది.

## ప్రాజెక్టులు కట్టేటోళ్లు కావాలా.. కూలగొట్టేటోళ్లు కావాలా : మంత్రి హరీశ్‌రావు

మెదక్ : తెలంగాణ సుభిక్షం కోసం సీఎం కేసీఆర్ ప్రాజెక్టులు కడుతుంటే, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రాజెక్టులను కూలగొడుతామని హెచ్చరిస్తున్నారని రాష్ట్ర ఆర్థిక, వైద్య శాఖ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. ఆదివారం మెదక్ జిల్లా చేగుంట మండలం బోనాల వద్ద కొండ పోచమ్మ సాగర్ కాలువ వద్ద ప్రత్యేక పూజలు చేసి నీటిని విడుదల చేశారు. అనంతరం నిజాంపేట మండలం నార్లాపూర్ హైదర్ చెరువుకు కాళేశ్వరం జలాలను విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ' కేసీఆర్ సంపద పెంచిండు. పేదలకు పంచిండు. ప్రాజెక్టులు కట్టిండు. రైతులకు నీళ్లు ఇచ్చిండు' అని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన ఒకడు కూలగొడుతా అంటున్నాడు. మరొకడు పేల్చేస్తా అంటున్నాడు. 'కూల్చేవాడు కావాలా. ప్రాజెక్టులు నిర్మించి రైతుల పంట పొలాల్లోకి నీళ్లు ఇచ్చే సీఎం కేసీఆర్ కావాలా ' రైతులు ఆలోచించాలని కోరారు.

ఝుూటా మాటాల కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నమ్మవద్దని అన్నారు.



సీఎం కేసీఆర్ రైతన్న బాగుండాలన్న ఉద్ధేశంతో 24 గంటల కరెంటు ఇస్తూ రైతులను ఆర్థికంగా ఆదుకుంటున్నారని చెప్పారు. ఇలాంటి కేసీఆర్‌ను గుండెల్లో పెట్టుకోవాలని సూచించారు.

(మిగతా 2లో..)

## 'కంటి వెలుగు' ఖర్చు కాంట్రాక్టర్లు, సర్పంచ్‌లపైనే!

ఖమ్మం,: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంతో సర్పంచులు, కాంట్రాక్టర్ల తలలు పట్టుకుంటున్నారు. రోజుకు రూ.1,500 ఇస్తున్నామని ప్రభుత్వం చెబుతుంది. కానీ కార్యక్రమం నిర్వహణకు అవసరమైన ఖర్చులు మీరే




పెట్టుకోవాలంటూ గ్రామాల్లో సర్పంచులకు అధికారులు ఆర్డర్? వేస్తుండగా, మున్సిపాలిటీల్లో మాత్రం కాంట్రాక్టర్ల నెత్తిన భారం మోపుతున్నారు. ముందు ఖర్చు చేసి, తర్వాత బిల్లులు పెట్టుకోవాలంటూ సూచిస్తున్నారు. అయితే ఇప్పటికే

(మిగతా 2లో..)

## రైతులకు శుభవార్త.. పీఎం కిసాన్ స్కీమ్ అప్‌డేట్.. ఖాతాల్లోకి డబ్బులు ఎప్పుడంటే..!

ఢిల్లీ:దేశంలోని రైతుల కోసం కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనేక ప్రయోజనకరమైన పథకాలను అమలు చేస్తోంది. తద్వారా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయవచ్చు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజనలో ఇప్పటివరకు 12 విడతలు రైతుల ఖాతాలకు చేరాయి.

13వ విడత ఎప్పుడెప్పుడా అని రైతులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దానికి సంబంధించిన కొత్త అప్‌డేట్ ఏమిటో తెలుసుకోండి.

హోలీకి ముందు వాయిదాలు అందుకోవచ్చు:

ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 13వ విడత హోలీలోపు రైతుల ఖాతాలోకి వస్తుందని భావిస్తున్నారు. త్వరలో 13వ విడత విడుదల చేసేందుకు కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఈ పథకాన్ని ఫిబ్రవరి 24, 2019న ప్రారంభించింది మోడీ సర్కార్. అంటే ఫిబ్రవరి 24, 2023 నాటికి ఈ పథకం 4 సంవత్సరాలు పూర్తవుతుంది. ఈ రోజున ప్రభుత్వం ఖాతాలోకి నిధులను బదిలీ చేయవచ్చని భావిస్తున్నారు. అయితే ఇప్పటి వరకు ప్రభుత్వం అధికారికంగా ఎలాంటి తేదీని ప్రకటించలేకపోయినా అదే రోజు ఖాతాల్లో డబ్బులు జమ అయ్యే అవకాశాలున్నాయని సమాచారం.

రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి, రైతుల ఆర్థిక స్థాయిని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజనను ప్రారంభించింది. ఈ పథకం కింద రైతులకు ప్రతి సంవత్సరం రూ.6000 సహాయం అందజేస్తారు. ఈ మొత్తం 6000 రూపాయలు మూడు వాయిదాల్లో అందజేస్తోంది కేంద్రం.

మాస్టర్ కీ టీవీ ఛానల్

ప్రస్తుతము తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ చానల్స్ అన్నీ మూడు పొలిటికల్ పార్టీలకు, మూడు కులాలకు పరిమితమై ఉన్నాయి. వారు వారి పార్టీలకు, కులాలకు అనుకూలమైన వార్తలను మాత్రమే ప్రసారం చేస్తున్నారు.

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ఛానల్ ద్వారా ప్రసారం చేసే ఉద్దేశంతో ఒక కొత్త స్కీమ్ ని ప్రవేశపెట్టాము.

NEW SCHEME:

TS మరియు AP రాష్ట్రాలలో ఉన్న ఒక్కొక్క నియోజకవర్గం నుండి వివిధ పార్టీలకు ,కులాలకు, సంస్థలకు చెందిన 10 నుండి 20 మంది వ్యక్తులను గుర్తించి, వారు ఇచ్చే వార్తలను, అభిప్రాయాలను సమస్యలను ఛానెల్ ద్వారా 100% ప్రసారం చేసి, YOUTUBE లింక్ కూడా ఇవ్వబోతున్నాము.

*వార్తలు పంపటానికి ఒక ప్రత్యేక టెలిగ్రామ్ నెంబర్ ని కూడా ఇస్తాము.*

వివరాలకు సంప్రదించండి.

Contact Numbers:

1. T.Aruna Kumari Shares Executive 91549 58315
2. G.Vasundhara Accounts 91549 58314
3. G.Srinivasrao Ap Incharge 94415 03772
4. Sri Buran Prabhakar, TS Incharge 93479 70131
5. S.Venkateshwarlu, Executive.TS reporters 90521 16405

# ఎస్సీల వర్గీకరణలో నెంబర్ వన్ దోషి బీజేపీ: మంద కృష్ణమాదిగ

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ నిర్లక్ష్యం చేస్తున్నదన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చేపట్టిన ప్రజా భరోసా యాత్ర తెలంగాణ ప్రజలకేమో గానీ ఎస్సీలకు భరోసా ఇవ్వలేదు అన్నారు. తెలంగాణ ప్రజలకు ఏమి భరోసా ఇవ్వగలుగుతారంటూ ఎద్దేవా చేశారు. మార్చి 15న ఎస్సీల వర్గీకరణ కోసం ఎమ్మెస్ పి స్టూడెంట్స్, యువత ఆధ్వర్యంలో హైదరాబాద్, విజయవాడ రెండు రహదారుల పై నిరసనలు చేపడతామన్నారు. ఇందుకోసం ఈ నెల 22 నుండి మార్చి 14 వరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో అన్ని మండలాల నుండి రాష్ట్ర రాజధాని వరకు పాదయాత్ర చేపడతామన్నారు. మార్చి 20న ఎస్సీ వర్గీకరణ కోసం ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద భారీ ధర్నా చేస్తామన్నారు. అనాథ పిల్లలకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని మంత్రుల నియోజకవర్గంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపడుతాం అన్నారు. బడ్జెట్ లో మూడు లక్షల కోట్లు కేటాయించినట్లు చెప్పి అనాథ పిల్లలకు మూడు రూపాయలు కేటాయించలేదు అన్నారు.

# సాయన్న పార్థివదేహానికి నివాళులర్పించిన సీఎం కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

సాయన్న మృతిపై సీఎం కేసీఆర్ సంతాపం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన చికిత్స పొందుతూ మృతి చెందడంపై సీఎం విచారం వ్యక్తం చేశారు. సాయన్న ఇంటికి చేరుకొని పార్థివదేహం వద్ద నివాళులర్పించారు. కుటుంబీకులను పరామర్శించారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా, వివిధ పదవుల ద్వారా సాయన్న చేసిన ప్రజాసేవ చిరస్మరణీయమన్నారు. ఈ సందర్భంగా సాయన్నతో ఉన్న అనుబంధాన్ని సీఎం గుర్తుచేసుకున్నారు. ఇదిలా ఉండగా.. సాయన్న అంత్యక్రియలు రేపు బన్సీలాల్‌పేట శ్మశాన వాటికలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# ఎమ్మెల్యే సాయన్న మృతికి మంత్రి కేటీఆర్ సంతాపం..

హైదరాబాద్, ఫిబ్రవరి 19:కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే సాయన్న మృతికి ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సాయన్న కంటోన్మెంట్ ప్రజల శ్రేయస్సు కోసం శ్రమించారని, ఆయన మృతి తీరని లోటన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. పలువురు మంత్రులు సైతం సాయన్న మృతికి సంతాపం



ప్రకటించారు. సాయన్న మృతిపై మంత్రులు పువ్వాడ అజయ్‌కుమార్, అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, గంగుల కమలాకర్‌తో పాటు పలువురు నేతలు సంతారం ప్రకటించారు. ఎమ్మెల్యే సాయన్న మరణం బాధాకరమన్నారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రికార్డు సాయన్నకు ఉందన్నారు. ఎప్పుడూ ప్రజలతో మమేకమై సమస్యలు పరిష్కరించే వారన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబసభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని పేర్కొన్నారు.

# శివాజీ మహారాజ్ చరిత్ర స్ఫూర్తిదాయకం : మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

మహబూబాబాద్ : ఛత్రపతి శివాజీ మహారాజ్ భరత మాత ముద్దుబిడ్డ అని, ఆయన చరిత్ర స్ఫూర్తిదాయకమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.



మహబూబాబాద్ జిల్లా తొర్రూరు బీఆర్ఎస్ కార్యాలయంలో శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

హిందూ వాహిని అధ్వర్యంలో జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ భారత దేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి, మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన మహాయోధుడని కొనియాడారు. స్త్రీలను గౌరవించి, హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడని ప్రశంసించారు.

ఛత్రపతి శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలను, ఆశయాలను పిల్లలకు తల్లిదండ్రులు బోధించాలని సూచించారు. యువకులు చెడు వ్యసనాలకు బానిసలుగా మారకుండా ధర్మ రక్షణ కొరకు పాటు పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులు కట్టేటోళ్లు కావాలా.. కూలగొట్టేటోళ్లు కావాలా : మంత్రి హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ ముఖ్యమంత్రి కాకపోతే గోదావరి జలాలు వచ్చునా..!

గోదావరి జలాలు మెతుకు సీమకు వస్తాయని చరిత్రలో ఏరోజైనా కలలు కన్నామా అని అన్నారు. సీఎం కేసీఆర్ గోదావరి నీళ్ల తెస్తానంటే వేము బతికుండంగా చూస్తామా. నీళ్లు వస్తాయా. అని ఎద్దేవా చేసిన కాంగ్రెస్, బీజేపీలకు తగిన గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని తెలిపారు. మేడిగడ్డ దగ్గర ఉన్న గోదావరిని వందల కిలోమీటర్లు దూరం తీసుకొచ్చి 20 తాటిచెట్ల ఎత్తుకు ఎత్తి చేగుంట మండలంలో గోదావరి జలాలు పారించడమంటే ఎంతో గొప్ప విషయమన్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 60 ఏళ్ల కాంగ్రెస్, టీడీపీల పాలనలో తాగునీటి కోసం మహిళలు బిందెలతో రోడ్లపైకి వచ్చి నీళ్లు తెచ్చుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ మిషన్ భగీరథ పథకం ప్రారంభించి ఇంటింటికీ నల్లాను ఏర్పాటు చేసి తాగునీటిని అందించారని, పొలం వాకిట్లోకి గోదావరి జలాలను తెచ్చారని గుర్తు చేశారు.

కొందరూ సోషల్ మీడియాలో చేస్తున్న గ్లోబల్ ప్రచారాలను నమ్మవద్దని కోరారు. కళ్ల ముందు కనబడుతున్న గోదావరి జలాలను చూడాలని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం పేదలను కొట్టి కార్పొరేటర్లకు పెట్టే ప్రయత్నం చేస్తుందని మంత్రి హరీశ్‌రావు విరుచుకుపడ్డారు. సంపదను పెంచి పేదలకు పంచే నాయకుడు బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ అని అన్నారు. రాబోయే రోజుల్లో అన్ని చెరువులు కూడా నింపే ప్రయత్నం చేస్తామని వెల్లడించారు. ఈ నీటితో ఎండాకాలంలో కూడా పుష్కలంగా నీళ్లు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# అవి వీడియో కాల్స్ కాదు!

హైదరాబాద్, ఫిబ్రవరి 19: న్యూడ్ వీడియో కాల్స్‌తో హైదరాబాద్‌లోని చంపాపేటకు చెందిన ఓ ప్రభుత్వ ఉద్యోగిని బెదిరించి లక్షల్లో డబ్బులు గుంజిన యువతి వ్యవహారంలో కొత్తకోణం వెలుగులోకి వచ్చింది.

న్యూడ్ వీడియో కాల్స్ చేసి డబ్బులు వసూలు చేయడం వాస్తవమే అయినా.. అవి నిజమైన వీడియో కాల్స్ కాదని తెలంగాణ సైబర్ పోలీసులు తేల్చారు. ఆ ఉద్యోగికి సైబర్ నేరగాళ్లు వీడియో కాల్ చేసి ముందే రికార్డు చేసిన న్యూడ్ వీడియోను చూపారని, అదే సమయంలో వేరే మహిళతో వాయిస్ ఓవర్ ద్వారా అతడిని కవ్వించి ఆ బాగోతాన్నంతా రికార్డు చేశారని, ఆ తర్వాత ఆ వీడియోను అందరికీ పంపుతామంటూ ఆ ఉద్యోగిని బెదిరించి డబ్బులు గుంజారని నిర్ధారించారు.

# 'కంటి వెలుగు' ఖర్చు కాంట్రాక్టర్లు, సర్పంచ్‌లపైనే!

(మొదటి పేజీ తరువాయి)

పెట్టిన ఖర్చులకు సంబంధించిన బిల్లులు రాక, 9 నెలల నుంచి 15వ ఫైనాన్స్ నిధులు పూర్తి స్థాయిలో రాక కష్టాలు పడుతుంటే.. మళ్లీ ఈ తిప్పలేంటంటూ సర్పంచులు వాపోతున్నారు. ఇక మున్సిపాలిటీల్లో ఏఈలు, డీఈలు రోజుకో కాంట్రాక్టర్?కు ఫోన్? చేసి ఇవాళ్టి ఖర్చులు మీరే పెట్టుకోవాలంటూ ఒత్తిడి తెస్తున్నారన్న ఆరోపణలున్నాయి. కాంట్రాక్టర్లతోనే టెంట్లు వేయించడం, టిఫిన్లు, మధ్యాహ్న భోజన ఖర్చులు పెట్టిస్తుండడంపై విమర్శలు వస్తున్నాయి.

గ్రామాల్లో సర్పంచులపై..

జిల్లాలో 55 టీమ్?లను ఏర్పాటు చేసి, 100 రోజుల పాటు కంటి వెలుగును నిర్వహించాలని ఆఫీసర్లు ప్లాన్? చేశారు. 589 గ్రామ పంచాయతీలు, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, మధిర, వైరా, సత్తుపల్లి మున్సిపాలిటీల్లోని 125 ప్రాంతాల్లో 714 క్యాంపులు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి గ్రామంలో కనీసం 10 నుంచి 13 రోజుల పాటు శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. గ్రామ పంచాయతీ భవనాలు, కమ్యూనిటీ హాళ్లు, రైతు వేదికల్లో ఈ ప్రోగ్రామ్?లు నిర్వహిస్తున్నా, ప్రతి చోట టెంట్, సిబ్బందికి టిఫిన్లు, భోజనాల ఖర్చు ఉంటోంది. 15 నుంచి 20 మంది సిబ్బందికి టిఫిన్లు, భోజనాలు, ఇతర ఖర్చులు కలిపి యావరేజీగా రోజుకు రూ.3 వేల వరకు ఖర్చు వస్తుందని అంటున్నారు. కనీసం ఒక సర్పంచ్? రూ.30 వేల వరకు ఖర్చు పెట్టుకోవాల్సి వస్తుందని చెబుతున్నారు. వీటిని పంచాయతీ నిధుల నుంచి అడ్జస్ట్ చేసుకోవాలని ఆఫీసర్లు చెబుతున్నారని, రెగ్యులర్? ఫండ్స్? రాక మల్టీపర్పస్? వర్కర్లకు సకాలంలో శాలరీలు ఇవ్వలేక ఇబ్బంది పడుతుంటే మళ్లీ ఇదేం బాదుడు అంటూ వాపోతున్నారు.

బిల్లులు ఆపుతారనే భయంతో..


మున్సిపాలిటీల్లో చోటా, మోటా కాంట్రాక్టర్ల బాధ మరోలా ఉంది. ప్రతి రోజూ తమలో ఎవరికో ఒకరికి ఆఫీసర్లు ఫోన్? చేసి ఇవాళ్టి ఖర్చులు పెట్టుకోవాలంటూ ఆర్డర్లు వేస్తున్నారని, కాదంటే ఎక్కడ బిల్లుల మంజూరీలో ఇబ్బంది పెడుతారోనన్న భయంతో తప్పడం లేదని అంటున్నారు. ఈ ఖర్చులను కూడా తర్వాత ప్రభుత్వం నుంచి ఇప్పిస్తామంటూ ఆఫీసర్లు నోటి మాటగా చెబుతున్నారు తప్ప, అవి నిజంగా వస్తాయన్న నమ్మకం లేదని వాపోతున్నారు. ఒక్కో కాంట్రాక్టర్? కనీసం రూ.10 వేల వరకు ఖర్చుపెట్టుకుంటున్నట్టు సమాచారం. అయితే గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు రోజుకు రూ.1500 చొప్పున ప్రభుత్వం నిధులను తర్వాత విడుదల చేస్తుందని ఉన్నతాధికారులు చెబుతున్నారు. అంతకు రెట్టింపు ఖర్చు అవుతుండడం ఇబ్బంది అయితే, కాంట్రాక్టర్లతో పెట్టించిన ఖర్చులు మాత్రం వారికి తిరిగి ఇవ్వడం ఉండదన్నది అందరికీ తెలిసిన విషయమే.

రూ.35 వేలు ఖర్చు పెట్టిన

మా ఊర్లో 10 రోజుల పాటు కంటి వెలుగు శిబిరాలు నిర్వహించారు. భోజనాలు, టిఫిన్లు, టీలు, టెంట్ల ఖర్చు నేనే పెట్టాను. టెంట్లకు రూ.5 వేలు కలిపి రూ.35 వేలు ఖర్చు చేశాను. బిల్లులు పెట్టుకోండి, తర్వాత వస్తాయని అధికారులు అంటున్నారు, తప్ప క్లారిటీ లేదు.

# అదానీ కోసం బయ్యారం బలి!

హైదరాబాద్, ఫిబ్రవరి 19: తమ అప్తుడికి మేలు చేసేందుకు కేంద్రంలోని బీజేపీ సర్కారు తెలంగాణకు చేసిన మరో అన్యాయం బట్టబయలైంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఇచ్చిన హామీ ప్రకారం ఖమ్మం జిల్లా బయ్యారంలో స్టీల్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేయాల్సిన కేంద్రం, అనేక కుంటిసాకులు చెప్తూ ప్లాంటు ఏర్పాటుకు ఎందుకు నిరాకరించిందో తేటతెల్లమైంది. ప్రధాని నరేంద్రమోదీ తన అనుంగు అనుచరుడికి మేలు చేసేందుకు నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు తీరని అన్యాయం చేసిన వైనం విస్తు గొలుపుతున్నది.



బయ్యారంలో స్టీల్ ప్లాంటు పెట్టి ఛత్తీస్‌గఢ్‌లోని బైలడిల్లా గనుల నుంచి ఇనుప ఖనిజం సరఫరా చేసేందుకు అనుమతి ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం ఎన్నిసార్లు మొరపెట్టుకొన్నా, మోదీ సర్కారు ఒప్పుకోలేదు. బయ్యారంలో అసలు స్టీల్‌ప్లాంటు పెట్టడమే లాభదాయకం కాదని బుకాయిస్తూ వచ్చింది. బైలడిల్లా గనులను అదానీ గ్రూప్‌కు అడ్డదారిలో కట్టబెట్టేందుకే కేంద్రం ఈ వాదన లేవనెత్తిందని ఇప్పుడు తేలిపోయింది. బైలడిల్లా గనులను కేంద్రం అదానీ గ్రూప్‌కు కట్టబెట్టిన తీరును తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె క్రిశాంక్ ట్విట్టర్‌లో వివరించారు.

రాష్ట్రం విన్నపాలు బుట్టదాఖలు

ఖమ్మం జిల్లాలోని బయ్యారంలో స్టీల్‌ప్లాంటు ఏర్పాటు తెలంగాణ ప్రజల దశాబ్దాల డిమాండ్. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సమయంలో ఇక్కడ ప్లాంటు ఏర్పాటుచేస్తామని అప్పటి కేంద్ర ప్రభుత్వం ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలో స్పష్టంగా హామీ ఇచ్చింది. యూపీఏ ప్రభుత్వం పోయి నరేంద్రమోదీ నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. 2014 మే నెలలో స్టీల్ ఆథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు బయ్యారంలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు కోసం పలు ప్రాంతాలను పరిశీలించారు.

ముడి ఇనుము సరఫరా, విద్యుత్తు, బొగ్గు, నీటి సరఫరాకు సంబంధించిన అంశాలను అధ్యయనం చేశారు. నిజానికి ఇలాంటి అధ్యయనాలు ఉమ్మడి ఏపీలో ఎన్నోసార్లు జరిగాయి. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఇక్కడి ఇనుప ఖనిజాన్ని ప్రైవేటు కంపెనీలకు ధారాదత్తం చేసే ప్రయత్నాలు కూడా జరిగాయి. మోదీ సర్కారు వచ్చాక కేంద్రం ఉన్నట్టుండి ప్లేటు ఫిరాయించింది. బయ్యారంలో ఉన్న ఖనిజంలో నాణ్యత లేదని, ప్లాంటు పెట్టడం లాభసాటి కాదని అడ్డదిడ్డ వాదనలు లేవదీసింది.

రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రి కూడా అదే పాట పాడారు. ఛత్తీస్‌గఢ్‌లోని బైలడిల్లా గనులు బయ్యారానికి చాలా దగ్గరగా ఉంటాయి కాబట్టి, బయ్యారంలో ప్లాంటు పెట్టి అవసరమైతే బైలడిల్లా గనుల నుంచి ఇనుప ధాతువును తెచ్చుకొనేందుకు అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం 2015 నవంబర్ 7వ తేదీన కేంద్రానికి లేఖ రాసింది. తర్వాత కూడా ఖనిజం సరఫరా కోసం నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎండీసీ)తో పాటు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతూనే ఉన్నది. అనేకసార్లు లేఖలు రాసింది. కానీ, మోదీ సర్కారు ఏనాడూ స్పందించలేదు. చివరకు బయ్యారంలో నాణ్యమైన ఖనిజం లేనందున అక్కడ ప్లాంటు ఏర్పాటు చేయటం సాధ్యపడదని కేంద్ర మంత్రులు ప్రకటించారు.

అదానీ వయా పోస్కో

బైలడిల్లా గనుల నుంచి బయ్యారానికి ఇనుప ధాతువు సరఫరాపై నిర్ణయం తీసుకోకుండా కేంద్రం మూడేండ్లపాటు తాత్సారం చేసింది. ఇప్పుడే అసలు కథ మొదలైంది. సీన్‌లోకి దక్షిణ కొరియాకు చెందిన పోస్కో కంపెనీ వచ్చింది. ఈ కంపెనీకి బైలడిల్లా నుంచి ఏటా 1.20 మిలియన్ టన్నుల ఇనుప ఖనిజం సరఫరా చేసేందుకు కేంద్ర క్యాబినెట్ 2018, ఏప్రిల్ 25న ఆమోదం తెలిపింది. 2018 ఏప్రిల్ నుంచి 2021 మార్చి 31వ తేదీ వరకు మూడేండ్ల పాటు ఖనిజాన్ని సరఫరా చేసేలా ఒప్పందం కుదిరింది.

ఉన్నట్టుండి 2018 నవంబర్ 20న బైలడిల్లా గనులకు అదానీ గ్రూప్ యజమానిగా తెరపైకి వచ్చింది. బైలడిల్లా ఐరన్ ఓర్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ తమ గ్రూప్ ఆఫ్ కంపెనీ అని సెబీకి 2018 నవంబర్ 21న అదానీ గ్రూప్ అధికారికంగా తెలిపింది. కథ ఇంతటితో ఆగిపోలేదు. పోస్కోకు ఖనిజం సరఫరా చేసే ఒప్పందం 2021, మార్చి 31తో ముగిసింది. ఇప్పుడే కథ ట్రక్లైమాక్స్‌కు వచ్చింది. పోస్కోతో కలిసి గుజరాత్‌లోని ముంద్రాలో రూ.37,500 కోట్లతో అతిపెద్ద స్టీల్‌ప్లాంటు ఏర్పాటుచేసేందుకు 2022, జనవరి 13న అదానీ గ్రూప్ ఒప్పందం చేసుకొన్నది. ఈ విషయాన్ని అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ స్వయంగా ట్విట్టర్‌లో వెల్లడించారు.

అటు ఇటు తిరిగి అదానీ ఇంటికి

మనదేశంలో ప్రైవేటు రంగంలో ఉన్న అతిపెద్ద పోర్టు ముంద్రా. ఇది గుజరాత్‌లోని కచ్ జిల్లాలో ఉన్నది. ఈ పోర్టు అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ (ఏపీ సెజ్)లో ఒక భాగం. అంటే.. ముంద్రా పోర్టు, ఏపీ సెజ్ మొత్తం అదానీ సొంతం. ఇప్పుడు ఛత్తీస్‌గఢ్‌లోని బైలడిల్లా గనుల నుంచి ఖనిజాన్ని తీసుకెళ్లి ఎక్కడో దేశానికి పశ్చిమ తీరాన ఉన్న ముంద్రాలో పోస్కో, అదానీ గ్రూప్ కలిసి నెలకొల్పుతున్న స్టీల్ ప్లాంటుకు సరఫరా చేస్తారన్నమాట. అసలు విషయం ఏమిటంటే బైలడిల్లా గనులకు యజమాని అదానీ గ్రూప్. ముంద్రాలో పెడుతున్న ప్లాంటు యజమాని కూడా అదానీ గ్రూపే. అంటే పరోక్షంగా బైలడిల్లా ఇనుప గనులను అదానీకి మోదీ సర్కారు గంపగుత్తగా రాసిచ్చేసిందన్నమాట. మధ్యలో పోస్కో అనే కంపెనీని పెట్టి కేంద్రం ఇంత నాటకం ఆడినట్టు నిపుణులు విశ్లేషిస్తున్నారు.

బయ్యారం దూరం.. ముంద్రా దగ్గరా?

ఛత్తీస్‌గఢ్‌లోని బైలడిల్లా గనుల నుంచి గుజరాత్‌లోని ముంద్రా పోర్టు దాదాపు 1,800 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఖమ్మంలోని బయ్యారం నుంచి బైలడిల్లా 180 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. అంటే పక్కనే ఉన్న బయ్యారానికి ఖనిజం ఇవ్వమంటే తిరస్కరించిన ప్రధాని మోదీ, తన సొంత రాష్ట్రంలో ఎక్కడో ఉన్న ముంద్రాకు ఖనిజాన్ని తరలించుకుపోయేందుకు అనుమతివ్వటం గమనార్హం. ఏపీలోని విశాఖపట్టణంలోని స్టీల్‌ప్లాంటుకు కూడా ఖనిజం బైలడిల్లా నుంచే వస్తుంది. విశాఖకు బైలడిల్లా 500 కిలోమీటర్లు. బయ్యారానికి తక్కువ నాణ్యత ఉన్నదైనా ఏదో ఒక ఖనిజం ఉన్నది కానీ, విశాఖకు సమీపంలో అసలు సొంత గనులే లేవు. అలాంటి విశాఖలో ప్లాంటు పెట్టగాలేంది.. బయ్యారంలో ఎందుకు పెట్టకూడదని తెలంగాణ ప్రభుత్వం గతంలోనే కేంద్రాన్ని ప్రశ్నించింది. అయినా, కేంద్రం మొండివైఖరి ప్రదర్శించటానికి అసలు కారణం ఇదని తెలంగాణవాదులు పేర్కొంటున్నారు.

మోదీజీ.. ఇది సిగ్గుచేటు

ప్రధాని మోదీకి దేశం కంటే ఆశ్రితుల ప్రయోజనాలే ఎక్కువ కావడం సిగ్గుచేటు. బయ్యారం స్టీల్ ప్లాంట్ కోసం బైలడిల్లా ఐరన్ ఓర్‌ను కేటాయించి ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం హామీని నిలుపుకోవాలని తెలంగాణ ప్రభుత్వం ఏండ్లుగా కోరుతున్నా పట్టించుకోని మోదీ సర్కారు, ఆ గనులను అదానీ గ్రూప్‌కు కట్టబెట్టింది.

# వైభవంగా శ్రీశైలం మల్లన్న రథోత్సవం.. భారీగా తరలివచ్చిన భక్తజనం

శ్రీశైలం: శ్రీశైలం మహా క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి రథోత్సవం నేత్ర శోభితంగా జరిగింది.

రథోత్సవాన్ని తిలకించేందుకు వేలాదిగా భక్తులు శ్రీశైల పురవీధులకు తరలివచ్చారు. స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను శోభాయమానంగా ముస్తాబు చేసి రథంపై అధిష్ఠించారు. జగద్గురు పీఠాధిపతి శివాచార్య మహాస్వామి, జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి, ధర్మకర్తల మండలి అధ్యక్షుడు చక్రపాణి రెడ్డి, ఈవో ఎస్. లవన్న స్వామి అమ్మవార్లకు గుమ్మడికాయలు, కొబ్బరికాయలు సమర్పించారు.

# పరమేశ్వరుని గుట్టపై ఆదిదంపతుల కల్యాణోత్సవం

వికారాబాద్ బ్యూరో 19 ఫిబ్రవరి ప్రజాపాలన : ఆంజనేయం మహావీరం బ్రహ్మ విష్ణు శివాత్మకం తరణార్క ప్రభో శాంతం రామదూతం నమామిహం. వాగర్థావివ సంపృక్తౌ వాగర్థ ప్రతిపత్తయే జగతః పితరౌ వందే పార్వతీ పరమేశ్వరౌ. మహాశివరాత్రి సందర్భాన్ని పురస్కరించుకొని పరమేశ్వరుని గుట్టపై ఆదిదంపరతుల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. రథాన్ని వివిధ రంగురంగుల పూలతో అతి సుందరంగా అలంకరించారు. అలంకరించిన రథంపై పార్వతీ





పరమేశ్వరుల అలంకరించిన చిత్రపటాలను ఉంచారు. వికారాబాద్ మండల పరిధిలోని పులుసుమామిడి గ్రామం నుండి పరమేశ్వరుని గుట్ట వరకు భక్తులు రథాన్ని లాగారు. ఓం నమః శివాయ, హరహర మహాదేవ, శంభో శంకర భక్తి నినాదాలు చేస్తూ రథోత్సవం ఊరేగింపు కొనసాగింది. వికారాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పులుసు మామిడి గ్రామ సర్పంచ్ నారెగూడెం కమాల్ రెడ్డి ఆధ్వర్యంలో రథోత్సవం, పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం ఆలయ అర్చకులు మంత్రోచ్చారణలతో ఆలయ ప్రాంగణం ప్రతిధ్వనించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ ఎక్కువ ఆనంద్ హాజరయ్యారు. ఆదిదేవుడైన పరమేశ్వరుని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవాన్ని చూసి తరించడానికి పులుసు మామిడి గ్రామ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. వేదమంత్రాల సాక్షిగా ఆది దంపతుల కళ్యాణోత్సవాన్ని వేదాచార్యులు నిర్వహించారు. వికారాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పులుసుమామిడి గ్రామ సర్పంచ్ నారెగూడెం కమాల్ రెడ్డి పుణ్యదంపతులు, పటేల్ మల్లేశం పుణ్యదంపతులు ఆదిదంపతుల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. భక్తులెల్లరు సుఖశాంతులతో పాడిపంటలతో సస్యశ్యామలంగా జీవించేందుకు కోరికలు కోరుకున్నారు. పరమేశ్వరుని గుట్టపై పార్వతీ పరమేశ్వరుల ఆలయం నవగ్రహాలు ఆంజనేయ స్వామిని భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మండల పరిషత్ అధ్యక్షురాలు కామిడి చంద్రకళ కమాల్ రెడ్డి, శివారెడ్డి పేట్ సహకార సంఘం డైరెక్టర్ జనార్ధన్ రెడ్డి, వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రిక్షాకాలనీ శివాలయంలో శివారాధన : మాజీ మంత్రి ఎ.చంద్రశేఖర్

వికారాబాద్ బ్యూరో 19 ఫిబ్రవరి ప్రజాపాలన : వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల రిక్షాకాలనీలోని శివాలయంలో మాజీ మంత్రి బిజెపి నాయకులు డాక్టర్ ఎ.చంద్రశేఖర్ శనివారం ప్రత్యేక పూజా కైంకర్యాలు నిర్వహించారు. రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఉపవాస దీక్షలో ఉన్న భక్తులు దైవారాధన అనంతరం ఉపవాస దీక్షను వదిలారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు సదానంద రెడ్డి, మాజీ కౌన్సిలర్ సురేష్, శ్రీనివాస్ గౌడ్, ప్యాట శంకర్, రాఘవన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# వైఎస్ షర్మిల పాదయాత్రను అడ్డుకోవడం దాష్టీకం

- అధికార మదంతో పోలీసు జులుం
- వైఎస్ఆర్ టి పి జిల్లా అధికార ప్రతినిధి కావలి వసంత్ కుమార్

వికారాబాద్ బ్యూరో 19 ఫిబ్రవరి ప్రజాపాలన : వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల పాదయాత్రను అడ్డుకుంటే రాజకీయ ముప్పుతుందని భ్రమ పడడం అవివేకం అని వైఎస్ఆర్ టిపి జిల్లా అధికార ప్రతినిధి కావలి వసంత్ కుమార్ ఘాటుగా విమర్శించారు. ఆదివారం ప్రజా పాలన బ్యూరో ఇంచార్జ్ తో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నియంత పాలన కుటుంబ పాలన మితిమీరుతోందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి చరమగీతం పాడాల్సిన రోజులు అతి దగ్గరలో ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో భూ ఆక్రమణ దందాకు తెరలేపిన





ఉద్దండులు బిఆర్ఎస్ నాయకులని తీవ్ర విమర్శ చేశారు. ధరణి పోర్టల్ భూములను కాజేస్తున్నారని చెప్పారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేస్తున్న అక్రమాలను, అవినీతిని, భూ కబ్జాలను ప్రశ్నించినందుకే వైఎస్ షర్మిలను అరెస్టు చేశారన్నారు. ఇది మంచి పద్ధతి కాదని తెలంగాణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వైఎస్ షర్మిల పాదయాత్ర సందర్భంగా ఆమెకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే తెలంగాణ ప్రభుత్వం షర్మిలను అరెస్టు చేయడం జరిగిందని ఆయన అన్నారు. తెలంగాణలో రాబోయేది వైఎస్సార్ తెలంగాణ పార్టీ అని ఆయన పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. షర్మిలను వెంటనే విడుదల చేయాలని, పాదయాత్రను యధావిధిగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని హితవు పలికారు.

# మృతుల కుటుంబాలకు ఎస్ కేఆర్ ట్రస్ట్ ఆర్ధిక సాయం

## -- ఎస్ కే ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి





వికారాబాద్ బ్యూరో 19 ఫిబ్రవరి ప్రజాపాలన : మర్పల్లి మండల పరిధిలోని పంచలింగాల్ గ్రామంలో మంగలి యశోద శనివారం రాత్రి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. అలాగే ఇదే గ్రామానికి చెందిన బైండ్ల నర్సింహులు రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై చికిత్స పొందుతూ మృతి చెందాడు. అట్టి విషయం తెలుసుకుని ఎస్ కే ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి వారి ఇద్దరి అంత్యక్రియలకు 5 వేల రూపాయల చొప్పున రూ.10 వేలు పంపించగా పీఏసీఎస్ చైర్మన్ ప్రవీణ్ రెడ్డి గ్రామస్తులతో కలిసి మృతుల ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ కే ఆర్ పంపిన నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చంద్రశేఖర్, ప్రవీణ్ రెడ్డి, మొగులయ్య, కిష్టయ్య, సంగయ్య, రాజు, బాగయ్య, సురేష్, అంజయ్య , సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

జగిత్యాల, ఫిబ్రవరి 19 (ప్రజపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణంలోని చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా పట్టణంలోని గీత విద్యాలయం సమీపంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఎమ్మెల్యే డా:



సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ ముదిగంటి రవీందర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ గోలీ శ్రీనివాస్ మండలోజు రాజేందర్ మరియు 29వ వార్డులో చత్రపతి శివాజి మహారాజ్ జయంతి సందర్భంగా శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గట్టు సతీష్ దేశాయి దామోదర్ రావు కౌన్సిలర్లు జుంబర్తి రాజ్ కుమార్ పంభాల రామ్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

# రామంతాపూర్లో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



మేడిపల్లి, ఫిబ్రవరి 19 (ప్రజాపాలన ప్రతినిధి)చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను రామంతాపూర్లో శివాజీ యూత్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తిండేరు హనుమంతరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, స్థానిక కార్పొరేటర్లు కక్కిరేని చేతన హరీష్, బండారు శ్రీవాణి వెంకట్రావు పాల్గొని టీవీ స్టూడియో మెయిన్ రోడ్డులో నెలకొన్న చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కక్కిరేణి హరీష్ ,సంజయ్ పటేల్, సుమన్ రావు, ఎల్లా చారి, నాగేష్ గుప్తా, సోమ శ్రీనివాసులు, రమేష్ గుప్తా, అరవింద్, రాపోలు సాయినాథ్, ముత్తినేని జగదీష్, సంకూరి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికలను బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంగా మార్చారు..

ఖమ్మం ఫిబ్రవరి 19 ప్రజా పాలన ప్రతినిధి ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజ ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ పత్రిక సమావేశం.లో మాట్లాడుతూ .ముజ్జుగూడెం రైతు వేదికలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంగా ఉపయోగించుకోవడం సిగ్గుచేటు, అని అన్నారు. సంబంధిత అధికారులు. కూడా చూసి చూడనట్టు ఉండటం మంచిది కాదు,రైతు వేధికలు రైతులకు ఉపయోగపడాలి కాని అధికార పార్టీ నాయకులకు పార్టీ కార్యకలాపాలకు కాదు,తక్షణమే అధికారులు. స్పందించి,వివరణ ఇవ్వాలని, వారిపై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాము అని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో ,పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు యంపిటీసి రేగురి వాసవి,యడవల్లి నాగరాజు, బోయిన వేణు, కుక్కల హనుమంతరావు,గోళ్ల శ్రీనివాసరావు,సోమన బోయిన వెంకన్న,కోండ ఉపేందర్,భూక్య రవి,యాతాకుల శ్రీనాథ్ ,పగిడిమర్రి అజయ్,తోట ధనుష్,తదితరులు పాల్గొన్నారు




# పరమశివుని అనుగ్రహంతో ప్రజలందరు క్షేమంగా ఉండాలి

## -- వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్ బ్యూరో 19 ఫిబ్రవరి ప్రజాపాలన : పరమశివుని అనుగ్రహంతో ప్రజలందరు క్షేమంగా ఉండాలని పరమశివున్ని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆకాంక్షించారు. ఆదివారం వికారాబాద్ మండల పరిధిలోని పులుసుమామిడి గ్రామ సమీపంలో గల పరమేశ్వరుని గుట్ట పై వెలసిన ఆదిదంపతుల కళ్యాణోత్సవానికి మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు పులుసు మామిడి గ్రామ సర్పంచ్ నారెగూడెం కమాల్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టువస్త్రాలు, తలంబ్రాలు అర్పించారు. పరమేశ్వరుని గుట్టపై నిర్వహించిన పార్వతీపరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని, స్వామి వార్లను దర్శించుకున్నారు.

ఈ కార్యక్రమంలో వికారాబాద్ మండల పరిషత్తు అధ్యక్షురాలు కామిడి చంద్రకళ కమాల్ రెడ్డి, కొటాలగూడ గ్రామ సర్పంచ్ రాములు నాయక్, కౌన్సిలర్ చిట్యాల అనంతరెడ్డి, శివారెడ్డి పెట్ పిఏసిఎస్ పులుసు మామిడి గ్రామ డైరెక్టర్ జనార్దన్ రెడ్డి, వికారాబాద్ మండల టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ బురాన్పల్లి అనిల్, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన


సంపాదకీయం

సోమవారం 20, ఫిబ్రవరి 2023

# దేశం మార్పు కోరుతున్నది

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజల సంక్షేమాన్ని విస్మరించి కార్పొరేట్లకు లాభం చేకూరుస్తూ ఉన్నది. దీనిపై ప్రజల్లో అసంతృప్తి నెలకొని ఉంది. దేశాన్ని అభివృద్ధి బాట పట్టించే నాయకుడి కోసం వారు ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో అపార వనరులున్నప్పటికీ దేశం ఇంకా ఎందుకు అభివృద్ధి సాధించలేదని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ సీఎం కేసీఆర్ ప్రజల్లో ఆలోచనలు రేకెత్తించారు. తెలంగాణ మాడల్ అభివృద్ధిని దేశానికి అందిస్తానని హామీ ఇచ్చారు. ఆయన సామర్థ్యాన్ని గుర్తించిన దేశ ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని ఆహ్వానిస్తున్నారు. అందుకే ఈ మధ్య కాలంలో దేశ్ కీ నేత కేసీఆర్ అనే మాట దేశమంతటా ఎక్కువగా వినిపిస్తున్నది.గత మూడు నాలుగు నెలలుగా దేశంలో తెలంగాణపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు యావత్ దేశాన్ని ఆలోచింపజేస్తున్నాయి. సీఎం కేసీఆర్ దార్శనిక పాలనలో తెలంగాణ అభివృద్ధిలో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా దూసుకుపోతున్నది. దీనికి భిన్నంగా మోదీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు కేంద్రం కార్పొరేట్ల కొమ్ముకాస్తూ సాధారణ జనాన్ని విస్మరించింది. ప్రభుత్వ రంగ సంస్థలను అడ్డికి పావు సేరు చొప్పున గౌతమ్ అదానీకి కట్ట బెడుతున్నారు. దీంతో అతి తక్కువ కాలంలోనే ప్రధాని సన్నిహితుడైన అదానీ ప్రపంచ కుబేరుల జాబితాలో అగ్ర స్థానంలోకి చేరారు. మరోవైపు కేంద్రం తనను ప్రశ్నించే పార్టీల నాయకులను వేధించేందుకు కేంద్ర ఈడీ, ఐటీ, సీబీలను ఉసి గొల్పుతున్నది. కానీ ప్రతి సందర్భంలో అన్యాయాన్ని ప్రశ్నించడానికి ఒక నాయకుడు వస్తారని చరిత్ర చెబుతున్నది. ఇప్పుడు సీఎం కేసీఆర్ అలా ముందుకు వచ్చి మోదీకి, బీజేపీకి పెద్ద సవాల్ విసిరారు. కేంద్రం నుంచి సహకారం లేకున్నా, కొత్తగా ఏర్పడిన రాష్ట్రాన్ని తన దార్శనికతతో అభివృద్ధి చేశారు. తెలంగాణను సిరుల మాగాణిగా తీర్చిదిద్దారు. ఈ నేపథ్యంలో దేశంలోని చాలా రాష్ట్రాల ప్రజలు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను తమ రాష్ట్రంలోనూ అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇది కేంద్రంలోని బీజేపీ సర్కారుకు రుచించడం లేదు. తెలంగాణ నాయకత్వాన్ని ఇలానే వదిలేస్తే రేపటి రోజున తమ ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందనే ఆందోళన బీజేపీలో మొదలైంది. అందుకే కొన్ని నెలలుగా సీఎం కేసీఆర్ పైనా, తెలంగాణ పైనా కక్ష పెంచుకుని రాజకీయ కుట్రలకు తెర లేపింది. ఎమ్మెల్యేలను కొని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అస్థిర పరచాలనుకున్నది. కానీ సీఎం కేసీఆర్ రాజకీయ చాణక్యం ముందు బీజేపీ దుష్ట పన్నాగం పారలేదు. పైగా కుట్రదారులు పోలీసులకు చిక్కడంతో బీజేపీ దుర్బుద్ధిని దేశం మొత్తం కళ్లారా చూసింది.అప్పటి నుంచే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై దేశ ప్రజల్లో నమ్మకం మొదలైంది. బీజేపీని ఎదుర్కోవడానికి ఇన్నాళ్లకు ఒక సరైన నాయకుడు దొరికారని యావత్ దేశం చర్చించుకుంది. ఈ నేపథ్యంలో బీజేపీని ఎదుర్కోవడం తమ వల్ల కాదు అనుకున్న పార్టీలను సైతం కేసీఆర్ ఆలోచనలో పడేశారు. మోదీని ఎదిరించిన తీరుని చూసి కేసీఆర్‌తో చేతులు కలుపుతున్నాయి. ఆయనను జాతీయ స్థాయి నాయకుడిగా భావిస్తున్నాయి. ఇదే సమయంలో బీజేపీని గద్దె దించడానికి టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చి దేశ రాజకీయాల్లోకి అడుగు పెట్టారు కేసీఆర్. కేసీఆర్ సామర్థ్యాన్ని గుర్తించి వివిధ రాష్ట్రాల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. ఈ తరుణంలో కేసీఆర్ రెండు ప్రధాన లక్ష్యాలు నిర్దేశించుకున్నారు. బీజేపీ నిరంకుశ పాలన నుంచి దేశానికి విముక్తి కలిగించడం ఒకటైతే, తెలంగాణ మాడల్ అభివృద్ధిని దేశానికి అందించడం మరొకటి. అసలు మన దేశానికి ఉన్న లక్ష్యం ఏమిటి? స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా మనం ఇంకా నీళ్లు, కరెంట్ కష్టాలను ఎదుర్కోవడానికి కారణం ఎవరు? దేశంలో అన్ని వనరులున్నా ప్రజలకు ఇంకా కష్టాలు ఎందుకు ఎదురవుతున్నాయి?%ొ% కేసీఆర్ సంధించిన ఈ ప్రశ్నలు ఇప్పుడు దేశంలో పెద్ద చర్చకు దారి తీశాయి. తెలంగాణ ఏర్పడిన కొత్తలో కూడా ఇలాంటి సమస్యలు ఉండేవి. కానీ ఎనిమిదేండ్ల కాలంలోనే ఈ సమస్యలు పరిష్కారమయ్యా యి. దీనికి కారణం ప్రజలు ఎన్నుకొన్న నాయకుడికి చిత్తశుద్ధి ఉండటం. అందుకే ప్రజాసేవ చేయా లనుకున్నప్పుడు ధన్ కీ బాత్ మాట లు వినకుండా మన్ కీ బాత్ మాటలు వినాలని కేసీఆర్ చెప్తారు.మన దేశానికి సరైన నాయకత్వం ఉంటే ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా మారుతుంది. ఏ దేశానికి లేని విధం గా యువ శక్తి, ప్రకృతి వనరులు మనకు అపారంగా ఉన్నాయి. కానీ ఒక విజన్ అంటూ లేని నాయకత్వం ఉండడం ఈ దేశ ప్రజల దౌర్భాగ్యం. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న నాయకులకు ఎంత సేపూ విద్వేషాలు రెచ్చగొట్టి అధికారంలోకి రావాలనే నీతిమాలిన రాజకీయ ఆలోచనలే తప్ప దేశం స్థితిగతులు మార్చాలన్న ఆలోచన లేదు. ఈ నేపథ్యంలో కేసీఆర్ తన ప్రణాళికలతో, ప్రసంగాలతో దేశ ప్రజలను ఆలోచింప చేస్తున్నారు. అందుకే ఆ సేతు హిమాచలం ఆయనకు మద్దతు ప్రకటిస్తుంది. అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ నినాదం ఇచ్చిన కేసీఆర్‌కు యావత్ దేశ రైతాంగం జేజేలు పలుకుతున్నది.కేసీఆర్ త్వరగా ఏ ఒక నిర్ణయానికి రారు. నిర్ణయం ప్రకటించే ముందు రోజుల తరబడి దానిని గురించి క్షుణ్ణంగా అధ్యయనం చేస్తారు. ఆ తర్వాతే దాన్ని ఆచరణలోకి తీసుకువస్తారు. ఇలా ప్రణాళిక ప్రకారం పనిచేసే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, అభివృద్ధి చేశారు. ఇప్పుడు మరోసారి విద్వేష రాజకీయాల్లో నలిగిపోతున్న భారతావనికి ఒక భరోసా కల్పించడానికి మరో మహొత్తర పోరాటానికి నడుం బిగించారు. ఈ పోరాటాన్ని కూడా విజయవంతంగా సాగించి ఆయన విజయం సాధిస్తారనడంలో సందేహం లేదు! బీజేపీకీ కౌంట్‌డౌన్ మొదలైంది. ఒక్కొక్క రాష్ట్రంలో బీఆర్ఎస్ వడివడిగా అడుగులు వేసుకుంటూ దేశ ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించడానికి దూసుకు వస్తున్నది. కేసీఆర్‌పై బీజేపీ ఎన్ని పన్నాగాలు పన్నినా అవి చెల్లవు. జనం కోసం పోరాడుతున్న నాయకుడి వెంటే ఆ జనం ఉంటారనే సత్యాన్ని చరిత్ర ప్రతిసారీ రుజువు చేస్తున్నది. ఈ నేపథ్యంలో కేసీఆర్ నాయకత్వంలో మహోజ్వల భారతావని ఆవిష్కృతం అవుతుందనేది దేశ ప్రజల ఆకాంక్ష.అసలు మన దేశానికి ఉన్న లక్ష్యం ఏమిటి? స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా మనం ఇంకా నీళ్లు, కరెంట్ కష్టాలను ఎదుర్కోవడానికి కారణం ఎవరు? దేశంలో అన్ని వనరులున్నా ప్రజలకు ఇంకా కష్టాలు ఎందుకు ఎదురవుతున్నాయి? కేసీఆర్ సంధించిన ఈ ప్రశ్నలు ఇప్పుడు దేశంలో పెద్ద చర్చకు దారి తీసాయి. తెలంగాణ ఏర్పడిన కొత్తలో కూడా ఇలాంటి సమస్యలు ఉండేవి. కానీ ఎనిమిదేండ్ల కాలంలోనే ఈ సమస్యలు పరిష్కారమయ్యాయి. దీనికి కారణం ప్రజలు ఎనుకున్న నాయకుడికి చిత్త శుద్ధి ఉండటం.

# అవినీతి, మోసం, అధికార పక్షం అండ.. అదానీ చరిత్ర



గుజరాత్ మారణ హోమం తర్వాత కాలంలో అదానీ ఇనుమడించిన ఉత్సాహంతో పెట్టుబడులు పెట్టడం మొదలెట్టాడు. అందరూ మోడీని దాదాపు ఒక అంటరాని వ్యక్తిగా బహిష్కరించిన ఆ కాలంలో మోడీని ఒక గొప్ప వ్యక్తిగా మళ్ళీ నిలబెట్టడానికి తోడ్పడ్డాడు. అప్పటినుంచీ వారిద్దరి మధ్య ఒక భాగస్వామ్యం ఏర్పడింది. నాటినుంచీ అది ఇద్దరికీ పరస్పరం తోడ్పడేదిగా, ఒకరినొకరు బలపరుచుకునేదిగా కొనసాగుతోంది.మోడీ త్వరలో ప్రధాని కానున్నాడన్న వాతావరణం ఏర్పడ్డాక అదానీ సంస్థల అభివృద్ధి తీరు పూర్తిగా వేరే స్థాయికి చేరుకుంది. మోడీని బిజెపి అధికారికంగా తన ప్రధాని అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత 12 నెలల కాలంలో అదానీ సంస్థల షేర్ల మార్కెట్ విలువ 65 శాతం పెరిగింది. 2001 నాటికి రూ.3,741 కోట్లుగా ఉన్న అదానీ గ్రూపు సంస్థల టర్నోవర్ 2013–14 నాటికి రూ.75, 659 కోట్లకు పెరిగింది ( 24 రెట్లు)అదానీ గ్రూపు కంపెనీల షేర్ల విలువ స్టాక్ మార్కెట్‌లో ఒక్కసారి కుప్పకూలిపోవడంతో చుక్కలు కనిపించాయి. హిండెన్‌బర్గ్ రిసెర్చి సంస్థ తన 129 పేజీల నివేదికను బైట పెట్టినప్పటినుంచీ ఇదే పరిస్థితి. అదానీ గ్రూపు సంస్థల రుణాలు ఏ మోతాదులో ఉన్నదీ, పన్నుల ఎగవేతకు ఏ విధంగా విదేశీ అడ్డదారులను తొక్కినదీ ఆ నివేదిక వెల్లడి చేసింది. భారతీయ వ్యాపార దిగ్గజం గౌతమ్ అదానీ "ప్రపంచ కార్పొరేట్ చరిత్రలోనే అతి పెద్ద కుంభకోణానికి" పాల్పడినట్టు హిండెన్‌బర్గ్ నివేదిక ప్రకటించింది. అందరికీ అందుబాటులో ఉండే సమాచారాన్ని జల్లెడ పట్టి సేకరించిన వివరాలతోబాటు బైటకు పొక్కిన కొన్ని ఇ-మెయిల్స్ ద్వారా దొరికిన సమాచారాన్ని కూడా చాలా శ్రద్ధగా అధ్యయనం చేసిన మీదట ఆ నివేదిక రూపొందింది. స్టాక్ మార్కెట్‌లో నమోదైన ఏడు కంపెనీలను, వాటికి అనుబంధ సంస్థలుగా ఉన్న 578 కంపెనీలను అదానీ, అతని కుటుంబ సభ్యులు మాత్రమే నిర్వహిస్తున్నారని ఆ నివేదిక ఎత్తిచూపింది. హిండెన్‌బర్గ్ నివేదిక వెల్లడి కాకమునుపు ఈ కంపెనీలకు అన్నింటికీ కలిపి 20,000 కోట్ల డాలర్ల మార్కెట్ విలువ ఉండేది (రూ.16 లక్షల కోట్ల రూపాయలు). ఒకసారి ఈ నివేదిక వివరాలు అందరికీ వెల్లడి కావడంతో పల్టీలు కొట్టి ఆ విలువ సగానికి సగం ఆవిరైపోయింది. పన్నులను ఎగవేయాలనుకునేవారికి ఆశ్రయం కల్పించే విదేశాలలో తప్పుడు పద్ధతులను అనుసరించడం, స్టాక్ లావాదేవీలలో తిమ్మిని బమ్మి చేసే ఎత్తుగడలను పాటించడం వంటి పనులకు అదానీ గ్రూపు పాల్పడిందని ఆ నివేదిక ఆరోపించింది. అదానీ కంపెనీల డాక్యుమెంట్లను, అందుబాటులోకి వచ్చిన సమాచారాన్ని విశ్లేషించిన మీదట ఆ గ్రూపు కంపెనీలకు రుణభారం చాలా ఎక్కువగా ఉందని, స్టాక్ మార్కెట్‌లో నమోదైన ఏడు కంపెనీలకూ చాలా ఎక్కువ విలువ ఉన్నట్టు చూపించారని నిర్ధారించింది. డొల్ల కంపెనీలను అడ్డం పెట్టుకుని షేర్ల ధరలను ఏ విధంగా పెంచుకుంటూ పోయారో, అలా బూటకపు అధిక ధరల ప్రాతిపదికను ఉపయోగించి ఆ షేర్లను తాకట్టు పెట్టి ప్రభుత్వ రంగ ఆర్థిక సంస్థలనుండి రుణాలను ఏవిధంగా పొందారో, ఆ లావాదేవీల ప్రాతిపదికన మార్కెట్‌లో షేర్ల విలువను ఏవిధంగా పెంచుకున్నారో ఆ నివేదిక చాలా వివరంగా తెలియజెప్పింది. మారిషస్, సైప్రస్, యుఎఇ వంటి దేశాలలో ఆ డొల్ల కంపెనీల స్థావరాలున్నట్టు వెల్లడించింది. నివేదికలో వెల్లడించిన చాలా అంశాలు అప్పటికే ఎవరైనా పొందగలిగే విధంగా అందుబాటులోనే ఉన్నాయి. వాటిని బట్టి అదానీ కంపెనీల లావాదేవీలపై ప్రభుత్వ నిఘా విభాగాలు, నియంత్రణ సంస్థలు నిజానికి విచారణ చేపట్టాలి. కాని ఆవిధంగా చేయడంలో ఆ ప్రభుత్వ సంస్థలు ఘోరంగా విఫలమయ్యాయి. దాంతో హిండెన్‌బర్గ్ నివేదిక మదుపుదారుల మీద, సాధారణ ప్రజానీకం మీద అధిక ప్రభావాన్ని కనపరచింది.ఈ ఉదంతంలో అదానీ గ్రూపు మొదట్లో స్పందించిన తీరు పేలవంగా ఉంది. "దేశభక్తి" రాజకీయాన్ని ముందుకు తేవడం, నివేదిక వాస్తవాలను పరిగణనలోకి తీసుకోలేదని ఆరోపించడం దీనిని సూచిస్తున్నది. 'అదానీ మీద దాడి అంటే ఇండియా మీద దాడి' అన్న తీరులో జరిగిన ప్రచారం ప్రజలను ఏవిధంగానూ సంతృప్తి పరచలేకపోయింది. షేర్ల ధరల పతనం కొనసాగింది. ఆ పతనాన్ని అరికట్టడానికి జోక్యం చేసుకునే క్రమంలో ప్రకటించిన అదనపు షేర్ల అమ్మకం (ఎఫ్‌పివో) తేలిపోయింది. అంచనాలకు మించి ఎక్కువగా ఆ షేర్లకు సానుకూల స్పందన వచ్చిందని మొదట్లో ప్రకటించుకున్నా, ఆ తర్వాత వాటి అమ్మకాన్ని రద్దు చేస్తున్నట్టు ప్రకటించవలసి వచ్చింది. నైతిక విలువలకు కట్టుబడి ఆవిధంగా చేస్తున్నట్టు ప్రకటించుకున్నా అది వాస్తవం కాదు. అదానీ స్వంత ధనంతో ఆ షేర్లను అధిక ధరకు కొనడం, సహచర కార్పొరేట్ సంస్థలు తోడుగా నిలవడంకోసం కొన్ని షేర్లను కొనడం తప్ప సాధారణ మదుపుదారులు ఎటువంటి ఆసక్తినీ కనపరచలేదు. దాంతో వాటి అమ్మకాన్ని రద్దు చేసుకున్నారు. డాలర్లలో అమ్మకానికి పెట్టిన షేర్లను కూడా వెనక్కి తీసుకున్నారు. ఈ పరిణామాలన్నింటినీ పరిశీలించినప్పుడు అత్యున్నత న్యాయస్థానం పర్యవేక్షణలో ఒక ఉన్నతస్థాయి విచారణను వెంటనే చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం ఔతోంది.

అదానీ సంపద మూలాలు

ప్రైవేటు రంగంలో ఓడరేవుల నిర్వహణ రంగంలో అతి పెద్ద కంపెనీగా, విద్యుదుత్పత్తి రంగంలో అతి పెద్ద ప్రైవేటు సంస్థగా ఉన్న కార్పొరేట్ సంస్థకు గౌతమ్ అదానీ అధిపతి. ఇది గాక, బొగ్గు గనులు, ముడిచమురు, సహజ వాయువు, గ్యాస్ పంపిణీ, విద్యుత్తు రవాణా, పంపిణీ, భవన నిర్మాణాలు, మౌలికవసతుల ప్రాజెక్టులు, లాజిస్టిక్స్ (వివిధ రంగాలలో ప్రాజెక్టులు చేపట్టడానికి కావలసిన ఏర్పాట్లన్నీ సమకూర్చడం) అంతర్జాతీయ వాణిజ్యం, విద్య, రియల్ ఎస్టేట్, ఖాద్య తైలాలు, ఆహారధాన్యాలను నిలవ చేయడం, తాజాగా విమానాశ్రయాల నిర్వహణలో దాదాపు గుత్తాధిపత్యాన్ని కలిగివుండడం – ఇవన్నీ అదానీ గ్రూపు సామ్రాజ్యంలో భాగంగా ఉన్నాయి. 28 దేశాలతో 30 రకాల సరుకుల వాణిజ్యాన్ని ప్రస్తుతం ఈ సంస్థలు నిర్వహిస్తున్నాయి. మోడీ కేంద్రంలో మొదటిసారి అధికారంలోకి వచ్చాక సెప్టెంబర్ 2014 నాటికి అదానీ గ్రూపు స్వంత ఆస్తుల విలువ 710 కోట్ల డాలర్లు అని ఫోర్బ్స్ సంస్థ అంచనా వేసింది. గౌతమ్ అదానీ తన కాలేజీ చదువును అర్థాంతరంగా ముగించాడు. కొన్నాళ్ళు వజ్రాల వ్యాపారంలో ఆరితేరిన తర్వాత 1981లో అహమ్మదాబాద్‌కు మకాం మార్చాడు. తన బంధువు ఒకరు పివిసి వ్యాపారం ప్రారంభించి నిర్వహించడానికి తోడ్పాటు అందించాడు. 1988లో అదానీ స్పోర్ట్స్ పేర క్రీడా రంగంలో ఒక వ్యాపారాన్ని ప్రారంభించాడు. దాంతో గుజరాత్‌లో అందరి దృష్టినీ ఆకట్టుకున్నాడు. దాంతోబాటు వివాదాలనూ మూటగట్టుకున్నాడు. ఐతే ఆ వ్యాపారం సైజు చూస్తే ఆ వ్యక్తి భవిష్యత్తులో ప్రపంచంలోనే రెండడో అతిపెద్ద ధనవంతుడు కాగలడని ఎవరూ అనుకోరు.గుజరాత్ లో చెలరేగిన మత మారణహోమం మోడీ రాజకీయ జీవితంలో అత్యంత క్లిష్టమైన ఘట్టం. మోడీని ముఖ్యమంత్రిగా తొలగించాలన్న డిమాండు ముందుకొచ్చింది. అప్పటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి సైతం ముఖ్యమంత్రిగా మోడీ ప్రవర్తించిన తీరును తప్పుబట్టారు. సిఐఐ మోడీ తీరును తీవ్రంగా ఆక్షేపించింది. సరిగ్గా ఆ సమయంలో అదానీ రంగంలోకి దిగాడు. గుజరాత్ పారిశ్రామికవేత్తల సంఘాన్ని నిలువునా చీల్చి పోటీ సంస్థగా 'రిసర్జెంట్ గ్రూప్ ఆఫ్ గుజరాత్' ను ఏర్పాటు చేశాడు. ఈ గ్రూపు ఆధ్వర్యంలో' వైబ్రెంట్ గుజరాత' శిఖరాగ్ర సదస్సును ఏర్పాటు చేయడంలో అదానీ ముఖ్య పాత్ర పోషించాడు. మోడీ చుట్టూ పారిశ్రామికవేత్తలతో కూడిన ఒక బలమైన అభిమానుల బృందాన్ని సమకూర్చడంలో కృతకృత్యుడయ్యాడు. 'గుజరాత్ నమూనా అభివృద్ధి' అనే ఒక కాల్పనిక భావనను ప్రచారంలో పెట్టగలిగాడు. అదే 2014 నాటికి మోడీ విజయం సాధించడానికి ప్రధాన ప్రాతిపదికగా ఉపయోగపడింది. గుజరాత్ మారణ హోమం తర్వాత కాలంలో అదానీ ఇనుమడించిన ఉత్సాహంతో పెట్టుబడులు పెట్టడం మొదలెట్టాడు. అందరూ మోడీని దాదాపు ఒక అంటరాని వ్యక్తిగా బహిష్కరించిన ఆ కాలంలో మోడీని ఒక గొప్ప వ్యక్తిగా మళ్ళీ నిలబెట్టడానికి తోడ్పడ్డాడు. నానుంచీ వారిద్దరి మధ్య ఒక భాగస్వామ్యం ఏర్పడింది. అప్పటినుంచీ అది ఇద్దరికీ పరస్పరం తోడ్పడేదిగా, ఒకరినొకరు బలపరుచుకునేదిగా కొనసాగుతోంది.2002 నుండి 2014 మధ్య కాలంలో (మోడీ ప్రధాని అయ్యే వరకూ) అదానీని మోడీ పూర్తి స్థాయిలో బలపరిచాడు. ముంద్రా పోర్టు చుట్టూ 7350 హెక్టార్ల భూమిని చదరపు మీటరుకు ఒక సెంటు చొప్పున రేటు నిర్ణయించి కేటాయించాడు. (18,375 ఎకరాలు, ఎకరా కి రూ.3200 చొప్పున) ఇది తక్కిన పారిశ్రామికవేత్తలకు కేటాయించిన రేటు కన్నా కూడా చాలా తక్కువ. అదే భూమిని అదానీ ఇతరులకి చదరపు మీటర్‌కు 11 డాలర్ల రేటుకు లీజుకు ఇచ్చాడు. ఇది అదానీ ప్రభుత్వానికి చెల్లించిన రేటు కన్నా వందరెట్లు ఎక్కువ. ఇది కాక...ఎస్ఇజడ్ కోసం అదానీ గ్రూపు సేకరించిన వేలాది ఎకరాల భూమికి స్టాంపు డ్యూటీ చెల్లింపు నుండి మినహాయించాడు. ఆ గ్రూపు అన్ని పర్యావరణ నిబంధనలనూ, గిరిజన రక్షణ చట్టాలనూ అడ్డగోలుగా ఉల్లంఘించింది. గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వ అధీనంలో నడిచే గుజరాత్ స్టేట్ పెట్రోలియం కార్పొరేషన్ అదానీకి రూ.70 కోట్లకు పైగా అక్రమ మార్గంలో లబ్ధి చేకూర్చిందని అప్పుడు కాగ్ తప్పుబట్టింది కూడా.ముంద్రా ఉత్తర భాగం ప్రాజెక్టులో, ఎస్ఇజడ్ లో అక్రమంగా చిట్టడవుల భూములను ఆక్రమించుకున్నందుకు, పర్యావరణాన్ని, స్థానిక జీవ వైవిధ్యాన్ని నాశనం చేసినందుకు అదానీపై యుపిఎ ప్రభుత్వం రూ.200 కోట్ల అపరాధరుసుం విధించింది. కాని దానిని మోడీ నాయకత్వంలోని గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించింది. అదానీ ప్రయోజనాలకోసం పర్యావరణ ప్రయోజనాలను బలి చేయడానికి మోడీ ఏ మాత్రమూ వెనుకాడలేదు. ఇక మోడీ త్వరలో ప్రధాని కానున్నాడన్న వాతావరణం ఏర్పడ్డాక అదానీ సంస్థల అభివృద్ధి తీరు పూర్తిగా వేరే స్థాయికి చేరుకుంది. మోడీని బిజెపి అధికారికంగా తన ప్రధాని అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత 12 నెలల కాలంలో అదానీ సంస్థల షేర్ల మార్కెట్ విలువ 65 శాతం పెరిగింది. 2001 నాటికి రూ.3,741 కోట్లుగా ఉన్న అదానీ గ్రూపు సంస్థల టర్నోవర్ 2013–14 నాటికి రూ.75, 659 కోట్లకు పెరిగింది ( 24 రెట్లు). సి.ఎం గా ఉన్న మోడీ ప్రధాని కానున్నాడన్న అంచనాకే అదానీ ఆస్తులు ఇంత భారీ స్థాయిలో పెరగడం అదానీ–మోడీ కూటమికి, వారి భజన బృందానికి అవసరమైనంత ఉత్సాహాన్ని కలిగించాయని వేరే చెప్పనవసరం లేదు.

# వర్తమానం ... కర్తవ్యం..

దేశ హద్దుల్లో పెట్టుబడి విశ్వ గద్దె ఎగిరాక
చరిత్ర తన చైతన్యాన్ని జమ్మిచెట్టుపై పెట్టి
అశోక వృక్షం నీడలో నిద్రలోకి జారుకుంది
కలుగులు దాటుతున్న దేశీయ ధనపతులు
కార్పొరేట్ పందికొక్కుల అవతారమెత్తి
అదునుకు ఉన్న పదునును పసిగట్టి
రాజకీయ పందిరిని మందిరం చేసుకున్నాయి
పుల్లా పుడక కూడేసి పిచ్చుకలు కట్టిన గూళ్ళపై
గద్దలు ఏకమై పెద్దరికపు తీర్పులు చేశాయి.
ఇంకేముంది ....
నెల వేతనాల కోతలు దిన కూలీలకు గోతులు
తెల్లోడిని తరిమి సాధించిన స్వాతంత్ర్యం వెతలు
అరకొరగా పెంచిన ఉపాధి కొమ్మల నరికివేతలు
తినే తిండీ, ఉండే గూడూ, కట్టే బట్ట కరువయ్యాయి
ధరలు సగటు మనిషికందని పరుగు పోటీకి దిగాయి
శ్రమ బతుకులు మెతుకులు వెతుక్కోసాగాయి
పోరాటాలు నేరమనే చట్టాలు పీఠాలెక్కాయి
హక్కుల గొంతుకలు నొక్కేశాయి.
ఇప్పుడేం చేయాలి ....?
చరిత్రను కదిపి లేపి జనానికి తాపితేగాని
జమ్మిచెట్టుపై చైతన్యం
జనంచేతి ఆయుధం కాదనేది నిజం
అందుకు గడ్డి పోగులకు
పోరాట పాఠాలు చెప్పాలి
పోగూ పోగూ కలిస్తేనే
యెంటి (తాడు) అవుతుందని
ఏనుగునైనా బంధించేది యెంటేననీ
ఇప్పుడు ఆ యెంట్లు పేనే
నిపుణులు కదలాలనీ
గడ్డి పోగులు ఏరి కలపాలనీ ...
సందేహం లేని సందేశం
గుండెగుండెనూ తాకేలా చేయాలి
అందుకు ఏ కులమైనా మతమైనా
ద్వేషాల దేహాలు వదిలి



చెమట చుక్కలు ఒక్కటిగా కలిపి
ఊరూ వాడా ఏకమై కదలాలి.

– ఉన్నం వెంకటేశ్వర్లు

# గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే వేతనాలు చెల్లించాలి...

## ప్రిజీంగ్ ఎత్తివేయాలని నేడు కార్మికుల ధర్నా

ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి తేదీ 19 ప్రజాపాలన ప్రతినిధి: గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలపై ప్రిజింగును ఎత్తివేసి వెంటనే కార్మికులకు వేతనాలు చెల్లించాలని సిఐటియు మండల కన్వీనర్ పోచమోని కృష్ణ డిమాండ్ చేశారు. జపాల గ్రామంలో ఆదివారం గ్రామపంచాయతీ సిబ్బంది పాదయాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు నాలుగు, ఐదు, ఆరు నెలల నుండి వేతనాలు రాక అనేక ఇబ్బందులు పాలవుతున్నారని అన్నారు. గ్రామపంచాయతీలో పాలకవర్గం




వేతనాల చెక్కులను రాసి పంపించిన ఎస్టీఓలో ప్రిజింగు ఉండడంతో వేతనాలు రాక ఇబ్బందులు అవుతున్నాయని చెప్పారు. మేము చెక్కులు వ్రాసి పంపాము మా చేతుల ఏమి లేదు అని పాలకవర్గం చేతులెత్తేస్తున్నారు. కార్మికుల చేత పనులు మాత్రం చేయించుకుంటున్నారని ఆరోపించారు. ఒక్కో గ్రామపంచాయతీలో ఐదు ఆరు నెలలుగా వేతనాలు రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారని చెప్పారు. బ్యాంకుల్లో ప్రీజింగు ఉండటంతో చెక్కులు పాస్ కావడం లేదని అన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పనిచేస్తున్న కార్మికులకు సాలించాలని 3000, 4000, 5000 వేతనాలు ఇస్తున్నారని అవి కూడా నెల నెల ఇవ్వకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బ్యాంకులో ప్రీజింగుఉండడంతో వెంటనే చెల్లించాలని రీజనింగ్ ఎత్తివేయాలని సోమవారం నాడు మండల్ ఆఫీస్ ముందు ఎస్ టి ఓ ముందు ధర్నాకు దిగుతున్నట్లు చెప్పారు ఇప్పటికైనచెల్లించాలని రీజనింగ్ ఎత్తివేసి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రేపు జరిగే ధర్నాకు మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ కార్మికులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల కార్యదర్శి భాస్కర్ జిల్లా నాయకులు జపాల జగన్ కార్మికులు జంగయ్య, యాదయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి అఖండ జ్యోతి చైతన్య రథ ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ యుగంధర్ రెడ్డి

మేడిపల్లి, ఫిబ్రవరి 19 (ప్రజాపాలన ప్రతినిధి) బర్కత్ పుర నుండి యాదగిరిగుట్టకు బయలుదేరిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి అఖండ జ్యోతి చైతన్య రథం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోనికి చేరుకోగా ప్రధాన రహదారిలో కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి అఖండ జ్యోతి లక్ష్మీనరసింహస్వామి పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రజలంతా సుఖ సంతోషాలతో



ఉండాలని ప్రార్థించారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో భక్తులు మహేందర్ రెడ్డి, నర్సిరెడ్డి, ప్రశాంత్, శంకర్, జైపాల్ రెడ్డి, రాంబాబు రెడ్డి బాలస్వామి భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగాహిందూ సామ్రాజ్య వ్యవస్థాపకుడు ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

రాయికల్, ఫిబ్రవరి 19 (ప్రజాపాలనప్రతినిధి): రాయికల్ మండలంలో ఇటిక్యాల,రామాజీపేట తాట్లవాయి,అల్లీపూర్ గ్రామాలతో పాటు రాయికల్ పట్టణ కేంద్రంలో శివాజీ (గోనెకాపు) రైతు యువజన సంఘంఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఛత్రపతి శివాజీ 394 జయంతి సందర్భంగా శివాజీ విగ్రహానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ



క్రూరమైన మొగలాయి పరిపాలనలో హిందూ సమాజం మగ్గుతున్న వేళ,హిందూ సమాజానికి రక్షణ లేని సమయంలో పవిత్ర మాతృమూర్తుల కన్నీళ్లు మహానదులై ప్రవహిస్తున్న వేళ ఛత్రపతి శివాజీ జన్మించాడని,శివాజీ మహారాజ్ స్వతంత్ర హైందవ సామ్రాజ్యాన్ని స్థాపించి హిందూదేశంలో హిందువులు సగర్వంగా జీవించగలిగే స్థితిని నిర్మాణం చేశాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలసర్పంచులు, రాయికల్ పట్టణశివాజీ రైతు యువజన సంఘం రైతులు,రాజకీయనాయకులు, గ్రామాల యువజన సంఘాలు,తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా కేంద్రంలో శివాజీ శోభాయాత్ర

శివాజీ తండ్రి షాహాజీ నిజాంషాహీల ప్రతినిధిగా ఉంటూ మొఘల్ రాజులను వ్యతిరేకిస్తూ యుద్ధాల్లో పాల్గొనేవాడు. నిజాంషాహీలపై షాజహాన్ దండయాత్ర చేసినపుడు షాహాజి సైనికులను బలోపేతం చేయడంలో కీలక పాత్ర వహించాడు. తన ఆదేశాలను ధిక్కరించినందుకు లఖూజీ జాదవ్‌రావ్ అనే మరాఠా యోధుణ్ణి నిజాంషాహీ ప్రభువు హత్య చేయించాడు. ఇది నచ్చని షాహాజీ నిజాంషాహీ ప్రభువు పైన తిరుగుబాటు బావుటా ఎగురవేసి స్వతంత్ర మరాఠా సామ్రాజ్యానికి నాంది పలికాడు. ఆదివారం జిల్లా కేంద్రంలో చత్రపతి శివాజీ మహారాజ్ శోభయాత్రను వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్ మాట్లాడుతూ కోట్లాది భారతీయులకు స్ఫూర్తిదాయకుడు, భరతమాత ముద్దుబిడ్డ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించామన్నారు.



వికారాబాద్ పట్టణంలోని ఆలంపల్లి నుండి సంతోషిమాత దేవాలయం వరకు ఘనంగా శోభాయాత్రను నిర్వహించామని స్పష్టం చేశారు. నేటి యువత ప్రతి ఒక్కరు చత్రపతి శివాజీ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకొని, దేశ సంరక్షణ కోసం మనందరం ఇలాగే ఏకతాటిపై నిలబడాలని కోరారు. వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, స్థానిక కౌన్సిలర్ సుధాంశు కిరణ్ పటేల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మేక చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు మాధవరెడ్డి, కోటిగారి శివరాజ్, పోకల సతీష్, కేపీ రాజు, ధన్నారం సాయి చరణ్ రెడ్డి, ప్రశాంత్, శివాజీ యూత్ నాయకులు, పట్టణ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి

మేడిపల్లి, ఫిబ్రవరి 19 (ప్రజాపాలన ప్రతినిధి): ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను రామంతాపూర్లో శివాజీ యూత్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తిండేరు హనుమంతరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పాల్గొని



ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తదాతలకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం భాస్కర్ రెడ్డి, డాక్టర్ బి వి చారి, మేకల ముత్యం రెడ్డి, నంది కంటి శివ, కనకయ్య, శివాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బాలరాజు యాదవ్, రాపోలు సాయినాథ్, మాజీ అధ్యక్షులు సిహెచ్ హరీష్, కొత్తపల్లి రమేష్, జిల్లా శ్రీనివాస్, నగేష్ గుప్తా, సోమ శ్రీనివాస్, కులకర్ణి నాగరాజు, యాదగిరి, సాగర్, జగదీష్, రోషన్, నీలకంత, బాలాచారి, అరవింద్, ప్రవీణ్ యాదవ్ భారీ ఎత్తున హిందూ బంధువులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ శోభయాత్ర

షాబాద్ ప్రజాపాలన :: షాబాద్ మండల్ నగర్ గూడ నుండి అన్ మోల్ గార్డెన్ వరకు చత్రపతి శివాజీ శోభాయాత్ర బజరంగ్ దళ్ విభాగ్ కో కన్వీనర్ గూడెం రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింద ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా కొండల్ రెడ్డి రావడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజం శివాజీ అడుగుజాడల్లో నడవాలని ఆయన జీవిత చరిత్రను వివరించరు ప్రతి ఒకరు



ఈ దేశం కోసం ఈ ధర్మం కోసం నిత్యం హిందువులపై జరుగుతున్న దాడులను తిప్పి కొట్టాల్సిన సమయం ఆసన్నమైందని దానికోసం మీరందరూ ఒక చత్రపతి శివాజీ లాగా యుద్ధం చేయవలసివస్తుంది . వెనక అడుగు వెయ్యవద్దని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ కార్యకర్తలు, లిఖిత్ చేవెళ్ల బజరంగ్దళ్ ప్రముఖ ధనుష్ వినయ్, నాగరాజు, శివ, కృష్ణ, పాండు ప్రవీణ్ కుమార్, మల్లేష్, శ్రీనివాస్, జంగయ్య, లింగం, మహేందర్, కిరణ్ ,రాము, వివిధ గ్రామాల నుండి యువకులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

# నందమూరి తారకరత్న మృతి పట్ల సంతాపం తెలిపిన టిడిపి ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం

మధిర ఫిబ్రవరి 19 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు నందమూరి తారకరత్న మృతికి సంతాపం ప్రకటించిన రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు డాక్టర్‌హా వాసిరెడ్డి రామనాథం ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న తారకరత్న, ఏపీ లో యువగళం పాదయాత్రలో పాల్గొంటూ తీవ్ర అస్వస్థతకు గురిఅయి 23 రోజులుగా నిపుణులైన వైద్యులచేహా



బెంగుళూర్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న తుది శ్వాస విడవటాన్ని టీడీపీ పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేక పోతున్నారని పార్టీకి తీరని లోటు అని తారకరత్న కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ రామనాథం సంతాప ప్రకటన గావించారు

# ప్రజానాట్యమండలి జిల్లా 3వ మహాసభలు

ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి తేదీ 19 ప్రజాపాలన ప్రతినిధి :వీధినాటకోత్సవాల ను జయప్రదం చేయండి ఫిబ్రవరి 26,27,28 – 2023, స్థలం: ఇబ్రహీంపట్నం దేశమును ప్రేమించుమన్న – మంచియన్నది పెంచుమన్న..దేశమంటే మట్టి కాదోయ్ – దేశమంటే మనుషులోయ్. అన్న గురజాడ అన్న అడుగుజాడల్లో నడుస్తూ. కష్టజీవుల పక్షాన సాంస్కృతిక మార్గంలో ముందుకు సాగుతోంది ప్రజానాట్యమండలి. పేద, ధనిక తేడాలులేని కులం, మతం అంతరాలు లేని సమాజాన్ని కోరుకొని ఆ దిశగా... ఆటై,



పాటై ప్రవహిస్తోంది. పనిలో కష్టం మరిచేందుకు మనిషి సృష్టించుకున్న కళను.. వారి కష్టాలను తుడిచే ఆయుధంగా మార్చింది ప్రజానాట్యమండలి. ధనవంతులు కుబేరులుగా, పేదలు మరింత పేదలుగా మారుతున్న ఈ తరుణంలో... కరోనా వారి కష్టాల్ని రెట్టింపు చేసింది. అండగా ఉండాల్సిన పెద్దలు ధనవంతులకే మద్దతిస్తూ పేదల్ని చీల్చేందుకు కుల, మతాల సిచ్చు రాజేస్తున్నారు. మీడియా, ప్రచార సాధనాల్ని పావులుగా వాడుకుంటూ అనత్యాల్ని విస్తరింప జేస్తున్నారు. వీటన్నిటికీ ధీటుగా శాంతి, సౌఖ్యం, ప్రేమ, దయాగుణాల్ని, నిజాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరముంది.జన చైతన్యం కోసం ప్రజా సాంస్కృతిని కాపాడుకుంటూ – ఏనాటికైనా మనిషే అజేయుడనే సత్యాన్ని వెలుగెత్తి చాటాలి. ఈ కర్తవ్యాన్ని ప్రజానాట్యమండలి దశాబ్దాలుగా నిర్వహిస్తూ వస్తోంది. ఈ కృషిని విస్తరించేందుకు, సాంస్కృతిక రక్షణకు మరోసారి మీ ముందుకొస్తోంది.

# పార్స్ భవిష్యత్తు కార్యాచరణపై సమాలోచన






హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం హైదరాబాద్ పార్స్ ఆఫీస్ లో సమావేశమై భవిష్యత్తు కార్యాచరణ పై సమాలోచన చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సిడబ్ల్యుసి మెంబర్ నాగుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ పార్స్ ని బలోపేతం చేసి పార్స్ ఆధ్వర్యంలో రాబోయే రాజకీయ పార్టీనీ విజయపథంలో నడిపించి 20 24 ఎన్నికలలో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో క్యాడర్ని బలోపేతం చేసుకుంటూ పార్స్ యొక్క నియమ నిబంధనలకు లోబడి పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్య రావు మరియు సి డబ్ల్యూ సి లీగల్ రిటైర్డ్ డిస్ట్రిక్ట్ జడ్జ్ మోర్తా రామదాసు సూచనల మేరకు పనిచేస్తామని క్యాడర్ ని బలోపేతం చేస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్స్ నేషనల్ కన్వీనర్ కటికల శివ భాగ్య రావు, డిస్ట్రిక్ట్ రిటైర్డ్ జడ్జ్ పార్స్ లీగల్ సెల్ మోర్త రామదాసు, తెలంగాణ అడ్వకేట్ విభాగం స్టేట్ ప్రెసిడెంట్ ఏలేటి యోహాన్, కేకేఎం ఫౌండర్ కుసుమ భోగరాజు, సిహెచ్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు

# పట్నంలో ప్రశాంత్ కుమార్ రెడ్డి కి ఘన స్వాగతం

## సీఎం కేసీఆర్ అన్ని మతాలను, వర్గాలను అక్కున చేర్చుకొని అభివృద్ధి చేస్తున్నారు

- పట్నం మున్సిపాలిటీలో తిరుగుతూ సమస్యలను తెలుసుకున్న బంటి
- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి)

ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి తేదీ 19 ప్రజాపాలన ప్రతినిధి: ప్రగతి నివేదన యాత్రలో భాగంగా 29వ రోజు బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) ఆదివారం నాడు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోకి ప్రవేశించగానే మహిళలు మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ప్రతి వార్డులోని కాలినికి వెల్లి, గడపగడపకు తిరుగుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రజలకు ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీలో పాదయాత్ర చేస్తున్న సంధర్భంలో ముస్లీం మైనార్టీలను కలిశారు వారికి ప్రభుత్వం చేస్తున్న పనులను వివరిస్తూ. వారి సమస్యలను తెలుసుకున్నారు. అదేవిధంగా గౌడ సోదరులను కూడా కలిశారు. అదేసంధర్భంలో గౌడ సోదరులు కల్లు తీసే సమయంలో ఉపయోగించే మోకును బంటి ధరించారు.మున్సిపాలిటీలో పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా సీసీ రోడ్లు, డ్రైనేజీ, శానిటేష్ వంటి అభివృద్ధి పనులు చేశామని అదేవిధంగా మండల కేంద్రం నుంచి ఇతర గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణ చేశామని, ముఖ్యంగా మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి త్రాగునీరు అందిస్తున్నామని, పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మీ పథకంతో 1,0116 రూపాయలను, గర్భిణీలు స్త్రీలు ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవం అయిన తర్వాత ఆడబిడ్డ పుడితే 13వేలు, మగబిడ్డ పుడితే 12వేల రూపాయలు అదేవిధంగా చంటిపాపకు కేసీఆర్ కిట్ ఇస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి పనులు చేస్తామని బంటి అన్నారు. ప్రగతి నివేదన యాత్రలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, మున్సిపల్ అధ్యక్షుడు అల్వాల్ వెంకట్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు చిలకల బుగ్గరాములు, ఎంపీపీ కృపేష్ కౌన్సిలర్స్ భానుబాబు, జగన్, సుజాత రవీందర్, సుధాకర్, మమత శ్రీనివాస్ రెడ్డి, పద్మ మల్లేష్ యాదవ్, ప్రసన్నలక్ష్మీ చిన్న, రమేష్, జగదీష్, శ్వేత బాలు, బాలరాజు, కో-ఆప్షన్ మెంబర్ మోయిజ్ పాష, ఎండీ మోబీన్, కిరణ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు జెర్కోని రాజు, సీనియర్ నాయకులు మల్లేష్ గౌడ్, అంజి రెడ్డి, భరత్ కుమార్, రైతు సంఘం మున్సిపల్ అధ్యక్షులు తెల్జురి బాలరాజు బీవైఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.



# గాయత్రి గోశాలకు ఆర్థికం సహాయం చేసిన మూటపల్లి గ్రామయూత్

రాయికల్, ఫిబ్రవరి 19 (ప్రజాపాలనప్రతినిధి): రాయికల్ మండలం కుమ్మరిపల్లి గ్రామంలోని గాయత్రి గోశాల కు మూటపల్లి గ్రామానికి చెందిన జవాన్ యూత్ సోదరులు గోవుల(గోమాత) గ్రాసఅవసరాల నిమిత్తం 21000/- రూ: ల ఆర్థిక సాయాన్ని



అందజేశారు. ఈ సందర్భంగా కుమ్మరిపల్లి గ్రామవాసులు జమాన్ యూత్ సోదరులకు ధన్యవాదాలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో గోశాల నిర్వాహకులు సామర్ల బుచ్చన్న కమలాకర్, గంగాధర్ గ్రామసర్పంచ్, ఎంపీటీసీ దొంతి నాగరాజు, యూత్ సభ్యులు అర్జున్, రమేష్, వేణు, సతీష్, రాజేందర్, శంకర్, నరసయ్య, కృష్ణ, రాజన్న, శ్రీనివాస్, అశోక్ ,శేఖర్ పాల్గొన్నారు.

# బాలుడి ప్రాణం తీసిన చర్చి గేట్

బోనకల్, ఫిబ్రవరి 19 ప్రజా పాలన ప్రతినిధి:ఓ బాలుడి ప్రాణం తీసిన చర్చి గేట్. అభం శుభం తెలియని ఆ చిన్నారి అద్దెకు ఉంటున్న ఇంటి పక్కనే గల చర్చి గేటు ఎక్కి మరో మిత్రుడుతో కలిసి ఆడుకుంటూ ప్రాణాలు పోగొట్టుకున్నాడు. తల్లిదండ్రులు ప్రతిరోజు కుమారుడిని తమవెంటే తీసుకెళ్లేవారు. కానీ ఆరోజు పనులు లేకపోవడంతో తల్లిదండ్రులు ఇంటి వద్దనే ఉన్నారు. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రమైన బోనకల్ గిరిజన కాలనీకి చెందిన బుక్య కిషోర్, రమన (నానికి) దంపతుల ఏకైక కుమారుడు మురళీకృష్ణ (7). మురళీకృష్ణ ఈనెల 17వ తేదీన తన మిత్రుడితో కలిసి ఇంటి పక్కనే గల చర్చికి ఏర్పాటుచేసిన రన్నింగ్ గేటు ఎక్కి ఆడుకుంటున్నాడు. అయితే ప్రమాదవశాత్తు ఆ గేటు ఒక్కసారిగా ఊడి మురళీకృష్ణ పై పడింది. దీంతో మురళీకృష్ణ తలకు బలమైన గాయాలు అయ్యాయి. వెంటనే తల్లిదండ్రులు బోనకల్లు లోనే ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి ప్రాథమిక చికిత్స చేర్పించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ఖమ్మంలోనే ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. మురళీకృష్ణ కు తలకు బలమైన గాయాలు అయ్యాయని వైద్యులు గుర్తించారు. దీంతో వైద్యులు తలకు కుట్లు వేసి వైద్యం చేశారు. అయితే తల స్కానింగ్ తీయగా తల సగభాగం పగిలిపోయి ప్రమాదకరంగా ఉంది. వైద్య చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శనివారం మృతి చెందాడు.



# వైభవంగా భూకైలాస్ జ్యోతిర్లింగేశ్వర జాతర

తాండు ప్రజా పాలన ప్రతినిధి తాండూర్ మండల పరిధిలోని భూకైలాస్ జ్యోతిర్లింగేశ్వర జాతర ఉత్సవాలు వైభవంగా జరిగాయి ఆదివారం రోజు కూడా భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు తీర్చుకున్నారు. పూజలు చేశారు. శివరాత్రి సందర్భంగా భక్తుల తాకిడి అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఇలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. .జాతర సందర్భంగా దేవాలయం సమీపంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తుల కొందరు శివరాత్రి ఉత్సవం సందర్భంగా ఫోటోలు దిగి అక్కడికక్కడే తీసుకున్నారు వైభవంగా జాతర పాల్గొన్న భక్తులకు భూకైలాస్ వ్యవస్థాపకులు వాసు పవర్ శుభాకాంక్షలు తెలిపారు.




ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోద మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9000178307 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| ఎన్.బందయ్య | - | చేవెళ్ల | - | 9959032940 |
| నరేందర్ | - | చేవెళ్ల | - | 9490148304 |
| ఎం.పరమేష్ | - | శంకరపల్లి | - | 7989723793 |
| జి.అర్జున్ | - | శంకరపట్నం | - | 7386777544 |
| ఎం.యాదయ్య | - | చేవేళ్ల నియోజకవర్గం | - | 8328236516 |
| ఎం.మురళీ | - | షాబాద్ | - | 9989770468 |
| తల్లాడ బాబురావు | - | వైరా | - | 9848236015 |
| ఈశ్వర్ రవితేజ పసుపులేటి | - | రూరల్ మధిర | - | 6305269141 |
| భుక్య శ్రీనివాస్ | - | బోనకల్ | - | 8688810293 |


# మహాశివరాత్రి లోకొనసాగుతున్న వైద్య శిభిరం

మధిర ఫిబ్రవరి 19 ప్రజాపాలన ప్రతినిధిహొమధిర మహాశివరాత్రి జాతరలో మండల పరధిలో పిహెచ్సి దెందుకూరు వైద్యులు డా. పృథ్వి మరియు పారా మెడికల్ సిబ్బంది ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం కూడ నడుస్తూన్నది అని తెలియపరిచినారు.జాతరకు వచ్చిన ప్రజలకు చిరు వ్యాదులకు చికిత్సచేసిహొ తగిన మందులు ఇస్తున్నారు. దీర్ఘా కాలిక సమస్యలు ఉన్న వారిని ప్రభుత్వ హాస్పిటల్ మధిర, ఖమ్మం కు వెళ్ళాలి అని సూచనలు, సలహాలు ఇస్తున్నారు. వివధ జబ్బులు గురించి ఆరోగ్య సిబ్బంది వచ్చిన వారికి ప్రత్యేక ఆరోగ్య సూత్రాలు తెలియజేస్తుఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ పద్మావతి హెచ్ఎస్ లంకా కొండయ్య ఎఎన్ఎమ్ లు జె విజయలక్ష్మిహొ కె రాజేశ్వరి సునీలా రాణి హెచ్ఎ నాగేశ్వరావు ఆశ కార్యకర్తలు తదితరులు సిబ్బంది పాల్గొని సేవలు అందిస్తూన్నారు. దేవాదాయ కమిటీ సిబ్బంది క్యాంపు కావలసిసిన ఏర్పాట్లు చేస్తున్నారు.



# 50 మంది ప్రజాసంఘాల నాయకులు అరెస్టు.. పోలీసు స్టేషన్ల వద్ద ఆందోళన

హైదరాబాద్: స్వేచ్ఛ ఐకాస, కవులు, ప్రజా సంఘాల నాయకులను హైదరాబాద్‌లో పోలీసులు అరెస్టు చేశారు. స్వేచ్ఛ ఐకాస ఆధ్వర్యంలో సైఫాబాద్‌లోని సామ్రాట్ భవనంలో 'భారత రాజ్యాంగం- మనుస్మృతి' అనే అంశంపై సదస్సు నిర్వహించారు.

అనంతరం బయటకు వస్తున్న ప్రముఖ రచయిత సతీష్ చందర్, కవి గాయకుడు జయరాజ్, స్వేచ్ఛ ఐకాస కన్వీనర్ రమేష్, పీవోడబ్ల్యూ అధ్యక్షురాలు ఝాన్సీ, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.మహేష్, ఎస్.వి.శ్రీకాంత్‌లతో పాటు మరో 50 మంది ప్రజా సంఘాల నాయకులను రవీంద్ర భారతి, ట్యాంక్‌బండ్ వద్ద పోలీసులు అరెస్టు చేశారు.ప్రజా సంఘాల నాయకులను వివిధ పోలీసు స్టేషన్లలో నిర్బంధించడాన్ని ఖండించిన ప్రజా, యువజన, విద్యార్థి సంఘాల నాయకులు పోలీస్ స్టేషన్ల వద్ద ఆందోళన కొనసాగించారు. రాజ్యాంగం ద్వారా ఏర్పడిన రాష్ట్రంలో రాజ్యాంగ పరిరక్షణ కోసం సమావేశం నిర్వహించే స్వేచ్ఛ కరవైందని విమర్శించారు. 125 అడుగుల విగ్రహం, సచివాలయానికి అంబేడ్కర్ పేరు పెడుతున్న పాలకులకు రాజ్యాంగ పరిరక్షణ బాధ్యత లేదా అని ప్రశ్నించారు. మనుస్మృతి మళ్లీ అమలు చేయాలని కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగం కాపాడుకోవాల్సిన బాధ్యతల పాలకులపైనే ఉందనే విషయాన్ని గ్రహించాలని హితవుపలికారు. పోలీసులు అరెస్టు చేసిన ప్రజా సంఘాల నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



తాండ్ర పట్టణంలో శివాజీ జయంతి ఉత్సవాల్లో వైభవంగా జరిగాయి .ఈ సందర్భంగా కాళిక దేవి టెంపుల్ నుండి ఒవరకు గౌతపూర్ శివాజీ క విగ్రహం వరకు ఊరేగింపుగా భక్తులు ఆడుతూ పాడుతూ తరలి వెళ్లారు తాండూర్ నియోజకవర్గ కౌన్సిలర్లు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఊరేగింపులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో తాండూర్ డిఎస్పి శేఖర్ గౌడ్ , సిఐ రాజేందర్ రెడ్డి, అద్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు ఆటపాటలతో డిజె సౌండ్ ఆటో పాటలతో భక్తుల డ్యాన్స్ ఊరేగింపు ఆటపాటలతో ఊరేగింపు కొనసాగింది.

# ప్రముఖ జర్నలిస్టు సతీష్ చందర్ తో పాటు మేధావులను అరెస్టు చేయడం అప్రజా స్వామికం

## తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్

హైదరాబాద్ ప్రజాపాలన ప్రతినిధి: ప్రముఖ జర్నలిస్ట్ సతీష్ చందర్ తో పాటు, జర్నలిజం కళాశాల కరస్పాండెంట్ గౌరీ మేడం, కవి జయరాజు ఇతర మేధావులను అప్రజా స్వామిక పద్ధతిలో అరెస్టు చేయడం సరైనది కాదని వారిని వెంటనే వారిని విడుదల చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది. భారత రాజ్యాంగం, మనుధర్మ శాస్త్రం గురించి వివరించడానికి ముఖ్య వక్తగా హాజరై భారత రాజ్యాంగం గురించి వివరించి మనుధర్మ శాస్త్రంలో ఉన్న మంచి చెడులను వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మనుధర్మ శాస్త్రం అవలంబింబించిన చెడులను చెప్పాల్సిన అవసరం ఉంది. ఈ బాధ్యత భుజాన వేసుకున్న మేధావులను సరైంది కాదని వారిని విడుదల చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ డాక్టర్ బండి విజయకుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని స్థానిక పోలీసులను కోరారు.

# అరెస్టులతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరు!షర్మిల అరెస్టును తీవ్రంగా ఖండించిన వైఎస్ఆర్ టిపి నేతలు

## ▶ షర్మిలను బేషరుతుగా విడుదల చేయాలి

## ▶ మధిర నియోజకవర్గం కోఆర్డినేటర్ మద్దెల ప్రసాదరావు

మధిర రూరల్ ఫిబ్రవరి 19 (ప్రజా పాలన ప్రతినిధి) అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ మధిర నియోజకవర్గ కోఆర్డినేటర్ దళిత విభాగం జిల్లా అధ్యక్షులు డాక్టర్ మద్దెల ప్రసాదరావుహో అన్నారు. వైయస్సార్ తెలంగాణ పార్టీ అధినేత వైఎస్ షర్మిలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయటానికి నిరసిస్తూ ఆదివారం వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ మధిర నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దెల ప్రసాదరావు మాట్లాడుతూ ప్రజల పక్షాన ఉద్యమం చేస్తున్న వైఎస్ షర్మిలను అరెస్టు చేయటం దుర్మార్గం అన్నారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పై అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయని గతంలో అనేక కేసులు సైతం నమోదయ్యాయని ఆయన గుర్తు చేశారు. అవినీతికి పాల్పడిన శంకర్ నాయక్ ని అరెస్టు చేయకుండా ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న షర్మిళను ఎందుకు అరెస్టు చేశారో చెప్పాలన్నారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజమని, విమర్శలు చేసినంత మాత్రాన అరెస్టు చేస్తారా అని ఆయన ప్రశ్నించారు. టిఆర్ఎస్ ఎనిమిదేళ్ళ పాలనతో ప్రజలు విసిగిపోయారన్నారు. టిఆర్ఎస్ కి ప్రత్యామ్నాయంగా వైయస్సార్ తెలంగాణ పార్టీని ప్రజల గుర్తించి తెలంగాణలో వైఎస్ షర్మిల చేపట్టిన కార్యక్రమాలకు ప్రజలు భారీ సంఖ్యలో హాజరు కావడంతో టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆందోళన మొదలైందన్నారు. రాష్ట్రంలో ప్రజల పక్షాన ప్రశ్నించే ప్రతిపక్షాలు లేకపోవడంతో వైయస్ షర్మిల ప్రజల పక్షాన పోరాటం చేసేందుకు రాష్ట్రంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ నేతలు చేస్తున్న అవినీతి అక్రమాలను ప



# హోమియో హాస్పిటల్ వాలంటీర్లకు చిరు సత్కారం.. చిన్నారుల సేవ అభినందనీయం - కుందా కోటేశ్వరరావు

మధిర రూరల్ ఫిబ్రవరి 19 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో ఆదివారం నాడుమధిర ఆత్కూర్ బైపాస్ రోడ్ లోని శ్రీమతి కుందా సావిత్రి సేవాసమితి హోమియో హాస్పిటల్ నందు వాలంటీర్లకు హోమియో హాస్పిటల్ నిర్మాణ దాత శ్రీ కుందా కోటేశ్వరరావు ఆంజనేయస్వామి బొమ్మ తో కూడిన వెండి చైన్లు బహూకరించడం జరిగింది ఈ సందర్భంగా హాస్పిటల్ నిర్మాణదాత కుందా కోటేశ్వరావు మాట్లాడుతూ ప్రతి ఆదివారం వాలంటీర్లుగా ఈ చిన్నారులు అందించే సేవ అనిర్వచనీయమని, చిన్న వయసు నుంచే సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవడం చాలా మంచి విషయమని, వారిని సేవా కార్యక్రమాలకు ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు.



హౌఈ సందర్భంగా హోమియో హాస్పిటల్ ఆర్గనైజర్ సంక్రాంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ పేద ప్రజలకు ఉపయోగకరంగా హోమియో హాస్పిటల్ హోమియో హాస్పిటల్ నిర్మించి అందించడమే కాకుండా ఇక్కడ సేవలందించే వాలంటీర్లకు ప్రోత్సాహకాలు అందించడంహో అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కుందా నాగభూషణం డా. కిలారు కామేశ్వరరావు, గోపాలకృష్ణమూర్తి,సుగ్గల రామకృష్ణ, మేడేపల్లి శ్రీనివాసరావు, చేడే సతీష్,చలువాది గోపికాంత్,ఖాసీం, ఆటో వలి రాజేశ్వరి, రిషిత, శృతి, కావ్య, రేష్మా, విష్ణుప్రియ, తేజశ్రీ, జయశ్రీ, మహాలక్ష్మి, ఎల్లేస్వరరావు, జగదీష్, గోపి,సుశాంత్, మేడేపల్లి సాయిరోహన్, సమీరా, వినూష్ తదితరులు పాల్గొన్నారు.

# రష్యా బ్యాంక్ నుంచి రహస్యంగా..



హైదరాబాద్, ఫిబ్రవరి 19: అదానీ గ్రూప్ ఆర్థిక అక్రమాలకు పాల్పడుతున్నదంటూ 'హిండెన్‌బర్గ్' రిసెర్చ్ సంస్థ చేసిన ఆరోపణలకు మరింత బలం చేకూరింది.

తక్కువ కాలంలోనే అదానీ గ్రూప్ ఈ స్థాయిలో వృద్ధిరేటు సాధించటంపై ఇప్పటికే 'బ్లూమ్‌బర్గ్' పత్రిక అనుమానాలు వ్యక్తం చేయగా, అదానీ గ్రూప్‌లో జరిగిన అక్రమాలపై తాజాగా ప్రపంచ ప్రఖ్యాత 'ఫోర్బ్స్' పత్రిక 'ఇన్‌సైడ్ ది ఆఫ్‌షోర్ ఎంపైర్ హెల్మ్‌డ్ బై గౌతమ్ అదానీస్ ఓల్డర్ బ్రదర్' పేరిట ఓ సమగ్ర కథనాన్ని వెలువరించింది. తాజా కథనంతో సోదరుడు వినోద్ అదానీ కంపెనీల గురించి తెలియదంటూ అదానీ గ్రూప్ చేసిన ప్రకటన అబద్ధమని తేలింది. ప్రస్తుతం ఈ కథనం మార్కెట్ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నది.

అదానీ సోదరుడైన వినోద్ అదానీ నియంత్రణలో ఉన్న సింగపూర్‌కు చెందిన పినకల్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్ (పీటీఈ) కంపెనీ 2020లో రష్యా ప్రభుత్వానికి చెందిన వీటీబీ బ్యాంకుతో ఓ రుణ ఒప్పందాన్ని కుదుర్చుకొన్నట్టు ఫోర్బ్స్ పేర్కొన్నది. ఈ ఒప్పందం ప్రకారం 2021లో వీటీబీ బ్యాంకు నుంచి రూ.2,176 కోట్ల రుణాన్ని పినకల్ కంపెనీ తీసుకున్నట్టు తెలిపింది. ఈ రుణం తీసుకోవడం కోసం అదానీ గ్రూప్‌నకు చెందిన అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ పోర్ట్స్, అదానీ పవర్‌కు చెందిన షేర్లను వినోద్ అదానీ తాకట్టు పెట్టినట్టు వెల్లడించింది. ఈ షేర్లు అదానీ గ్రూప్ ప్రమోటర్ కంపెనీలైన ఆఫ్రో ఏషియా ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్, వరల్డ్ వైడ్ ఎమర్జింగ్ మార్కెట్ హోల్డింగ్ కంపెనీల పేర్లతో ఉన్నట్టు తెలిపింది. భారత కంపెనీల నిబంధనల మేరకు ప్రమోటర్లు తమ షేర్లను తాకట్టు పెడితే స్టాక్ ఎక్స్‌చేంజిలకు విధిగా ఆ విషయాన్ని తెలపాల్సి ఉంటుంది.

అయితే ఇప్పటి వరకు ఈ రుణానికి సంబంధించిన విషయాన్ని అదానీ గ్రూప్ రహస్యంగా ఉంచిందని ఫోర్బ్స్ ఆరోపించింది. అలాగే, బ్యాంక్‌కు సమర్పించిన పత్రాల్లో కూడా డొల్ల కంపెనీలను పేర్కొన్నట్టు, వాటికి సంబంధించి కొన్ని తప్పులను గుర్తించినట్టు వెల్లడించింది. అంటే ఒకవిధంగా మదుపర్లను, వాటాదార్లను మోసపుచ్చి అదానీ గ్రూప్, వినోద్ ద్వారా ఆర్థిక అవకతవకలకు పాల్పడి రష్యా బ్యాంకు నుంచి రుణాన్ని పొందినట్టు అర్థమవుతున్నది. దీనికి సంబంధించి పూర్తి ఆధారాలు తమదగ్గర ఉన్నాయని, కావాలంటే ఇస్తామంటూ ఫోర్బ్స్ తెలిపింది. తాము కనిపెట్టిన విషయాలపై అదానీ గ్రూప్‌తో పాటు ఈ అక్రమ లావాదేవీలకు సూత్రదారుడైన వినోద్ అదానీ స్పందనను కోరామని, అయితే వారి నుంచి ఎలాంటి సమాధానం రాలేదని పత్రిక వెల్లడించింది.

హిండెన్‌బర్గ్ లేవనెత్తిన పలు ప్రశ్నలకు అదానీ గ్రూప్ పసలేని సమాధానమిచ్చింది. గౌతమ్ అదానీ సోదరుడు వినోద్ అదానీ కంపెనీ నిధులు, ఆర్థిక లావాదేవీల గురించి తమకు తెలియదంటూ 413 పేజీలతో విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నది. దీనిపై హిండెన్‌బర్గ్ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసింది. 'వినోద్ అదానీ, విదేశాల్లోని ఆయనకు చెందిన డొల్ల కంపెనీలతో అదానీ గ్రూప్ బిలియన్ డాలర్ల కొద్దీ అనుమానాస్పద లావాదేవీలు జరుపుతున్నట్టు నివేదికలో చెప్పాం. ఆ డొల్ల కంపెనీలతోనే అదానీ గ్రూప్ ఖాతాల్లో మోసాలు, షేర్లలో అవకతవకలకు పాల్పడుతున్నదని రుజువులతో సహా బయటపెట్టాం. వినోద్ అదానీ కంపెనీలకు బిలియన్ డాలర్ల నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయని అదానీ గ్రూప్‌ను ఈ క్రమంలోనే ప్రశ్నించాం. కానీ వీటికి అదానీ గ్రూప్ తన 413 పేజీల స్పందనలో జవాబు చెప్పలేదు.

అంతేకాకుండా వినోద్‌కి అదానీ గ్రూప్‌తో ఎలాంటి సంబంధంలేదని, వినోద్ కంపెనీ నిధుల గురించి తమకు తెలియదని బదులిచ్చింది. ఇది ఆశ్చర్యకరం' అంటూ హిండెన్‌బర్గ్ దుయ్యబట్టింది. ఇప్పుడు ఫోర్బ్స్ కథనాన్ని విశ్లేషిస్తే, హిండెన్‌బర్గ్ ఆరోపణలు నిజమేనని తెలుస్తున్నది. అదానీ గ్రూప్ అనుమతి లేకుండా కంపెనీ షేర్లను తాకట్టు పెట్టి వినోద్ కంపెనీ రుణం తీసుకోవడం సాధ్యంకాదు. అంతేకాకుండా, ఆ తీసుకొన్న రుణాన్ని కూడా వేరే మార్గంలో పరోక్షంగా అదానీ గ్రూప్‌కే లబ్ధిచేకూర్చేలా వినోద్ ప్రవర్తించారని వార్తలు వస్తున్నాయి. అంటే గౌతమ్ అదానీ కనుసన్నల్లోనే ఈ అక్రమ లావాదేవీలు పూర్తైనట్టు అర్థమవుతున్నది. గత వేసవిలో అంబుజా, ఏసీసీ సిమెంట్స్ కొనుగోలు సమయంలో మారిషస్‌కు చెందిన ఎండీవర్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ తమ అనుబంధ సంస్థేనని అదానీ గ్రూప్ ప్రకటించింది. ఈ సంస్థ ద్వారానే అంబుజా, ఏసీసీ కంపెనీల షేర్లను కొననున్నట్టు వెల్లడించింది. కాగా ఈ ఎండీవర్ కంపెనీ సాక్షాత్తూ వినోద్‌దేనని 'ఫోర్బ్స్' బయటపెట్టింది. వెరసి వినోద్ అదానీ కంపెనీ నిధుల గురించి తమకు తెలియదంటూ 413 పేజీలతో అదానీ గ్రూప్ విడుదల చేసిన ప్రకటన ఓ తప్పుడు కథనమని అర్థమవుతున్నది. వినోద్ అదానీ ద్వారా గౌతమ్ అదానీ గ్రూప్ భారీగా లబ్ధి పొందినట్టు స్పష్టమవుతున్నది.

అదానీ గ్రూప్ వ్యాపార సామ్రాజ్య విస్తరణలో గౌతమ్ అదానీ అన్న వినోద్ అదానీ కీలక పాత్ర పోషించినట్టు వార్తలు వస్తున్నాయి. దుబాయ్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న వినోద్, సింగపూర్‌లో ఎక్కువగా ఉంటారని ఫోర్బ్స్ పేర్కొన్నది. ముప్పై ఏండ్లుగా ఈయన విదేశాల్లోనే ఉంటున్నట్టు వెల్లడించింది. వినోద్ శాంతిలాల్ అదానీ, వినోద్ శాంతిలాల్ షా అనే పేర్లతోనూ ఈయన్ని పిలుస్తారు. ప్రవాస భారతీయుడి (ఎన్ఆర్ఐ)గా ఈయన 60కి పైగా డొల్ల కంపెనీలను దుబాయ్, సింగపూర్, మారిషస్, యూఏఈ, బహమాస్, బ్రిటిష్ వర్జిన్ ఐల్యాండ్స్, సైమన్ ఐల్యాండ్స్ తదితర దేశాల నుంచి నడిపిస్తున్నట్టు సమాచారం. గత ఏడాది చివరి నాటికి వినోద్ అదానీ ఆస్తుల విలువ రూ.1.7 లక్షల కోట్లుగా చెబుతారు. మరే ఎన్నారైకి ఈ స్థాయి లో ఆస్తులు లేవు. 'పనామా పేపర్ల' కేసులోనూ వినోద్ అదానీ పేరు ఉన్నది. ఆ సమయంలోనే ఈయన వినోద్ శాంతిలాల్ షాగా పేరు మార్చుకున్నట్టు చెబుతారు. తమ గ్రూప్ కంపెనీల్లో వినోద్ అదానీకి ఎలాంటి ప్రమేయం లేదని అదానీ గ్రూప్ చెబుతున్నప్పటికీ, ఫోర్బ్స్ నివేదిక, అదానీ గ్రూప్ డాక్యుమెంట్లను పరిశీలిస్తే, అదానీ పవర్‌తో పాటు ఆరు గ్రూప్ కంపెనీల తెర వెనుక కార్యకలాపాలను వినోద్ చక్కబెడుతుంటారని స్పష్టమవుతున్నది. తమ్ముడు రాజేశ్ అదానీతో పాటు వినోద్ అదానీ కూడా రూ.6,800 కోట్ల వజ్రాల వ్యాపార కుంభకోణంలో నిందితుడిగా ఉన్నారు. వినోద్ కుమారుడు ప్రణవ్ అదానీ ఎంటర్‌ప్రైజెస్‌కు ఎండీగా వ్యవహరిస్తుండటం గమనార్హం.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

జన్నారం, ఫిబ్రవరి 19, ప్రజాపాలన: మండలంలోని పలు గ్రామాలలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి (153) వేడుకలను హిందూ వాహిని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఆదివారం శివాజీ సేన నాయకులు అదిలాబాద్ నియోజకవర్గ నాయకులు బాపూరావు మండలంలోని ఇంధన్ పల్లి, తొమ్మిది గుడిసెల పల్లె, రేండ్లగూడ లలో ఛత్రపతి శివాజీ విగ్రహ స్థాపనకు భూమి పూజ



చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవుని గూడా కవ్వాల్ గ్రామాలలో చత్రపతి శివాజీ విగ్రహం అయన ఆవిష్కరించారు. చత్రపతి శివాజీ 16 సంవత్సరాల వయసులోనే పరాయి పాలకులపై సమర శంఖం పూరించి దేశ భక్తిని చాటుకొని దేశ వ్యతిరేక, ధర్మం వ్యతిరేక సంఘ విద్రోహుల పాలిట సింహస్వప్నంగా నిలచి అఖండ హైందవ భారతావని గురించి గొప్ప పోరాటం చేశాడన్నారు. శివాజీ జీవితం నుంచి ఈనాటి యువకులు జాతీయత దేశభక్తి స్వశక్తి మాతృభక్తి నేర్చుకోవాలని ఆయన అన్నారు ఈ సందర్భంగా రాథోడ్ రమేష్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ విగ్రహనికి 20000 రూపాయలు విరాళం అందజేసినట్టు తెలియజేశారు. అదేవిధంగా మండలంలోని హిందూ వాహిని నాయకులు చత్రపతి శివాజీ విగ్రహానికి దాతలు ముందుకు వచ్చి విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల చెందిన చత్రపతి శివాజీ అభిమానులు హిందూ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని విశ్రాంతి కలెక్టర్ చత్రపతి శివాజీ ప్రతిష్టాపన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని హిందూ వాహిని భక్తులు వారు కూడా అన్నదాన కార్యక్రమం కోసం తమ వంతు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని భక్తులు, ఛత్రపతి శివాజీ మహారాజ్ అభిమానులు, గ్రామ ప్రజలు, ఇతరులు పాల్గొన్నారు.

# బర్డ్ వాక్ లో నిర్మల్ జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి

జన్నారం, ఫిబ్రవరి 19 ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని ఇంధన్ పల్లి అటవీ రేంజ్ పరిధిలో అటవీ అధికారులు నిర్వహిస్తున్న బర్డ్ వాక్ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి పాల్గొన్నారు. ఆదివారం మండలంలోని ఇందన్ పల్లి రేంజ్ పరిధిలో గనిశెట్టి కుంట వద్ద పక్షి ప్రేమికులతో కెమెరాలలో



పక్షులను చూస్తూ వారికి కెమెరాలు పక్షులను బంధించారు. ఈ సందర్భంగా డిఎఫ్ఓ మాధవరావు మాట్లాడుతూ మండలంలోని కవ్వాల్ అటవీ జోన్ పరిధిలో రెండు రోజులుగా బర్డ్ వాక్ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. బర్డ్ బాగ్ మొదటిరోజు 75 మంది పక్షి ప్రేమికులు పాల్గొన్నరని ఆయన తెలిపారు. జన్నారం అటవీ రేంజ్ లోని పరిధిలోని బైసన్ గుంట గుండు అటవీ ప్రాంతాల్లో పక్షులను పక్షి ప్రేమికులు వీక్షించి వాటిని తమ కెమెరాలోకి తీసుకున్నారు. కవ్వాల్ అటవీ ప్రాంతం తిలకించడం పక్షి ప్రేమికులకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు. పక్షి ప్రేమికులు వారి కెమెరాల్లో కొత్త కొత్త పక్షులను బంధించి ఆహ్లాకాన్ని పొందుతామన్నారు. మండలంలోని కవ్వాల్ అటవీ రేంజ్ పరిధిలో రెండో విడత బర్డ్ వాక్ పక్షి ప్రేమికుల కోసం అన్ని ఏర్పట్లు చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్నారం, ఇందనపల్లి, తాళ్ల పేట్ రేంజ్ అటవీ అధికారులు, పక్షి ప్రేమికులు, ఇతరులు పాల్గొన్నారు

# తెదేపా గూటికి కన్నా లక్ష్మీనారాయణ.. 23న పార్టీలో చేరే అవకాశం!


గుంటూరు: మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ తెదేపాలో చేరనున్నారు. ఈనెల 23న మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో చేరేందుకు రంగం సిద్ధమైంది.

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజుతో ఇమడలేక ఆయన పార్టీని వీడిన సంగతి తెలిసిందే. ఈనెల 16న భాజపాకు రాజీనామా చేసిన ఆయన భవిష్యత్ కార్యాచరణపై చర్చించటానికి సన్నిహితులు, శ్రేయోభిలాషులు, అభిమానులతో ఆదివారం గుంటూరులోని తన నివాసంలో సమావేశమయ్యారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలతో పాటు కృష్ణా, ఎన్టీఆర్, ప్రకాశం జిల్లాల నుంచి పలువురు హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... "రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలు, రాక్షస పాలనతో రాష్ట్ర భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. అమరావతి రాజధాని విషయంలో వైకాపా ప్రభుత్వం తీరుతో రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతోంది. ఈనేపథ్యంలో రాష్ట్రాన్ని తిరిగి బాగు చేయగల సమర్థత, రాజకీయ దక్షత చంద్రబాబుకు మాత్రమే ఉంది.



## వెబ్ సిరీస్ కోసం దగ్గుబాటి హీరోల సాలీడ్ రెమ్యునరేషన్



విక్టరీ వెంకటేష్ దగ్గుబాటి రానా కాంబినేషన్ లో నెట్ ఫ్లిక్స్ లో రానా నాయుడు అనే వెబ్ సిరీస్ తెరకెక్కిన సంగతి తెలిసిందే. ఈ వెబ్ సిరీస్ ట్రైలర్ ఇప్పటికే రిలీజ్ అయ్యి ఆకట్టుకుంది. ఇదిలా ఉంటే ఈ వెబ్ సిరీస్ క్రైమ్ థ్రిల్లర్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కింది. ఇక దీనిలో తండ్రి కొడుకులు గా వెంకటేష్ రానా నటించడం విశేషం. అయితే జైల్లో ఉండి వచ్చిన తండ్రిని విపరీతంగా ద్వేషించి కొడుకు పాత్రలో అతను నటించాడు. ఇక ఈ వెబ్ సిరీస్ ని త్వరలో స్ట్రీమింగ్ చేయడానికి నెట్ ఫ్లిక్స్ రెడీ అవుతుంది. ఇద్దరు స్టార్స్ మొదటిసారిగా డిజిటల్ ప్లాట్ ఫామ్ లో కలిసి నటించడం ఒక విశేషం అయితే ఇద్దరు కూడా ఒకే ఫ్యామిలీ హీరోలు కావడం మరో విశేషం. ఈ నేపథ్యంలో రానా నాయుడు వెబ్ సిరీస్ పై భారీ హైప్ క్రియేట్ అయ్యింది. ఇదిలా ఉంటే ఈ వెబ్ సిరీస్ ని భారీ బడ్జెట్ తో నెట్ ఫ్లిక్స్ నిర్మించినట్లు తెలుస్తుంది. అలాగే దీని కోసం వెంకటేష్ ఏకంగా పదికోట్ల రెమ్యునరేషన్ తీసుకోగా రానా కూడా ఎనిమిది కోట్ల రెమ్యునరేషన్ ని తీసుకున్నట్లు తెలుస్తుంది. నిజానికి ఈ ఇద్దరు హీరోలు సినిమాలకి కూడా ఈ స్థాయిలో రెమ్యునరేషన్ తీసుకోవడం లేదనేది టాక్. అయితే నెట్ ఫ్లిక్స్ మాత్రం గ్రాండియర్ కోసం భారీగా రెమ్యునరేషన్ ఇచ్చి రానా నాయుడు వెబ్ సిరీస్ ని నిర్మించింది అని టాక్ వినిపిస్తుంది. ఇదిలా ఉంటే వెంకటేష్ ప్రస్తుతం శైలేంద్ర కొలను దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్ కాన్సెప్ట్ తో సైంధవ్ అనే సినిమా చేస్తున్నాడు. ఘర్షణ తర్వాత అలాంటి సీరియస్ రోల్ లో ఈ మూవీలో వెంకటేష్ మళ్ళీ వేస్తున్నాడు. ఇక రానా కూడా రెండు మూడు ప్రాజెక్ట్స్ ని చేతిలో పెట్టుకొని ఉన్నాడు. అయితే ఏది కూడా సెట్స్ పైకి వెళ్ళలేదు.

## ప్రభాస్ ఫ్యాన్స్ కి కొత్త టెన్షన్...



మోడల్గా కెరీర్ను ఆరంభించి హీరోయిన్గా మారిన అందాల భామ కృతి సనన్... బాలీవుడ్ లో వరుసగా స్టార్ హీరో సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంది. మహేశ్ బాబు హీరోగా నటించిన 'వన్: నేనొక్కడినే' తో సినీ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చారు. 'దిల్ వాలే' 'లూకా చప్పీ' 'మిమి' వంటి చిత్రాలతో ప్రేక్షకులను అలరించారు. అనంతరం బాలీవుడ్ నుంచి వరుసగా అవకాశాలు రావడంతో అక్కడే సినిమాలు చేస్తూ స్థిరపడిపోయారు. ఇక ఈ భామకు గత ఏడాది నుంచి అవకాశాలు ఉన్నా కలిసి రావడం లేదని చెప్పాలి. కృతి నటించిన లాస్ట్ 4 మూవీస్ బాక్స్ ఆఫీస్ వద్ద బోల్తా పడ్డాయి. టైగర్ ష్రాఫ్ తో 'హీరో పంతి-2' అక్షయ్ కుమార్ తో బచ్చన్ పాండే వరుణ్ ధావన్ తో బెడియ ఇక కార్తిక్ ఆర్యన్ తో షెహజాదా సినిమాల్లో నటించింది. ఈ సినిమాలు అన్ని బాక్స్ ఆఫీస్ వద్ద భారీ పరాజయం మూటగట్టుకున్నాయి. దీంతో కృతి సనన్ కెరియర్ పై భారీ ఎఫెక్ట్ పడినట్లే చెప్పాలి. ఈ భామ నటించిన చిత్రాలన్నీ బాక్స్ ఆఫీస్ వద్ద ఫ్లాప్ గా నిలవడంతో ఐరన్ లెగ్ గా భావిస్తున్నారు. ఇప్పుడు ఇది ఇలా ఉంటే... ప్రభాస్ ఫ్యాన్స్ తెగ ఆందోళన చెందుతున్నారు. ప్రభాస్ కృతి సనన్ ముఖ్యపాత్రల్లో నటిస్తున్న తాజా సినిమా 'ఆది పురుష్'. బాలీవుడ్ టాప్ డైరెక్టర్ ఓం రౌత్ తెరకెక్కిస్తున్న ఈ పాన్ ఇండియన్ చిత్రంలో సైఫ్ అలీ ఖాన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇందులో ప్రభాస్ శ్రీ రాముడిగా నటిస్తుండగా సైఫ్ రావణుడిగా కనిపించనున్నాడు. కృతి సనన్ సీతగా కనిపిస్తోంది. సన్నీ సింగ్ కూడా కీలక పాత్ర పోషిస్తున్నాడు. అయితే ఈ సినిమా కూడా కృతి లెగ్ ఎఫెక్ట్ తో బాక్స్ ఆఫీస్ వద్ద పోతుందా అని టెన్షన్ పడుతున్నారు.

# ఆగష్టులో రాబోతున్న భోళా శంకర్



మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం మెహర్ రమేష్ దర్శకత్వంలో సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. తమిళ్ హిట్ మూవీ వేదాళంకి రీమేక్ గా తెరకెక్కుతున్న ఈ సినిమాలో కీర్తి సురేష్ మెగాస్టార్ చెల్లిగా నటిస్తుంది. ఇక తమన్నా హీరోయిన్ గా నటిస్తుంది. ఇక ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా సాగుతుంది. గ్యాప్ తీసుకోకుండా ఈ సినిమాని కంప్లీట్ చేసే యోచనలో మెగాస్టార్ ఉన్నట్లు తెలుస్తుంది. ఇక ఈ ఏడాది వాల్తేర్ వీరయ్య సినిమాతో సూపర్ సక్సెస్ అందుకున్న మెగాస్టార్ చిరంజీవి ఇప్పుడు భోళా శంకర్ సినిమాతో మరో బ్లాక్ బస్టర్ హిట్ ని ఖాతాలో వేసుకోవాలని భావిస్తున్నారు. అయితే ఇది ఇప్పటికే తెలుగులో కూడా డబ్ అయిన వేదాళం రీమేక్ కావడంతో కొంత టెన్షన్ ఉంది. ఆల్రెడీ గాడ్ ఫాదర్ సినిమాతో మెగాస్టార్ అనుకున్న స్థాయిలో ప్రేక్షకులని మెప్పించలేకపోయారు. ఒరిజినల్ స్టోరీ లూసీఫర్ తెలుగులో కూడా డబ్ అయ్యి చాలా మంది చూసేయడంతో గాడ్ ఫాదర్ సక్సెస్ అయిన కూడా ఆశించిన స్థాయిలో వసూళ్లు రాలేదు. అయితే భోళా శంకర్ సినిమాకి వచ్చే సరికి ఆ మూవీ రిలీజ్ అయ్యి ఎనిమిదేళ్ళు అవుతుంది. అలాగే కంటెంట్ లో కూడా చాలా మార్పులు చేసి మెగాస్టార్ ఇమేజ్ ని దృష్టిలో ఉంచుకొని ప్రెజెంట్ ట్రెండ్ కి కనెక్ట్ అయ్యే ఎలిమెంట్స్ తో కథని మెహర్ రమేష్ సిద్ధం చేసినట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో చిరంజీవి కూడా ఆ మార్పులపై ఇంటరెస్టింగ్ చూపించి రీమేక్ కి రెడీ అయినట్లు తెలుస్తుంది. వాల్తేర్ వీరయ్య సినిమాకి మించి ఎంటర్టైన్మెంట్ ని భోళా శంకర్ సినిమా ద్వారా అందిస్తామని మెగాస్టార్ కూడా ప్రామిస్ చేశారు. ఇదిలా ఉంటే ఈ మూవీని ఆగష్టులో రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నట్లుగా టాక్ వినిపిస్తుంది. ముందు ఏప్రిల్ లో రిలీజ్ చేయాలి అనుకున్న షూటింగ్ పోస్ట్ ప్రొడక్షన్ కంప్లీట్ అయ్యే సరికి సమయం పడుతుందని భావిస్తున్నట్లు టాక్. ఈ నేపథ్యంలో ఆగష్టులో రిలీజ్ బెటర్ అనే నిర్ణయానికి చిత్ర యూనిట్ వచ్చినట్లు ఫిల్మ్ నగర్ సర్కిల్ లో వినిపిస్తున్న మాట.

# 'మానాడు' రీమేక్ కు అంతా రెడీనా?



ఇతర భాషల్లో బ్లాక్ బస్టర్ హిట్ లుగా నిలిచిన మూవీస్ ని తెలుగు స్టార్స్ తో ఈ మధ్య రీమేక్ లు చేయడం అనేది ఈ మధ్య మరీ ఎక్కువవుతోంది. 'అయ్యప్పనుమ్ కోషియుమ్' ని పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో 'భీమ్లానాయక్'గా రీమేక్ చేయడం ఆ తరువాత 'లూసీఫర్' ని మెగాస్టార్ చిరంజీవితో 'గాడ్ పాదర్'గా తెరకెక్కించడం తెలిసిందే. ఇదే పంథాలో మరో బ్లాక్ బస్టర్ హిట్ మూవీ కూడా తెలుగులో రీమేక్ కాబోతోంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా మొదలైనట్టుగా తెలుస్తోంది. తమిళంలో శింబు హీరోగా ఏస్.జె. సూర్య కీలక పాత్రలో రూపొందిన మూవీ 'మానాడు'. కల్యాణి ప్రయదర్శన్ హీరోయిన్ గా నటించిన ఈ మూవీని వెంకట్ ప్రభు తెరకెక్కించాడు. విచిత్రమైన స్క్రీన్ ప్లేతో సాగే యాక్షన్ థ్రిల్లర్ మూవీగా తెరకెక్కిన ఈ సినిమా తమిళనాట సంచలన విజయాన్ని సాధించింది. హీరోగా శింబు కెరీర్ ని మళ్లీ గాడిలో పెట్టింది. 2021 నవంబర్ 25న విడుదలైన ఈ మూవీని తెలుగులో రీమేక్ చేయబోతున్నారు. తెలుగు రీమేక్ డబ్బింగ్ హక్కుల కోసం భారీ పోటీ నెలకొనడంతో సురేష్ ప్రొడక్షన్స్ అధినేత డి.సురేష్ బాబు దాదాపు 12 కోట్లకు ఈ మూవీ రీమేక్ హక్కుల్ని దక్కించుకున్నారు. నాగచైతన్య కూడా ఈ మూవీ రీమేక్ హక్కుల కోసం ట్రై చేసి చివరి నిమిషంలో విరమించుకోవడం తెలిసిందే. అయితే ఈ మూవీని మాస్ మహారాజా రవితేజ డీజే టిల్లు ఫేమ్ సిద్దూ జొన్నలగడ్డ కాంబినేషన్ లో రీమేక్ చేయబోతున్నారట. ఇప్పటికే ఈ ఇద్దరు హీరోలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసినట్టుగా తెలిసింది. శింబు క్యారెక్టర్ లో సిద్దూ జొన్నలగడ్డ నటించనుండగా ఏస్.జె.సూర్య క్యారెక్టర్ లో మాస్ మహారాజా రవితేజ నటించనున్నారట. అత్యంత భారీ స్థాయిలో సెట్స్ పైకి రానున్న ఈ మూవీకి ప్రవీణ్ సత్తారు దర్శకత్వం వహించనున్నాడు. ఇప్పటికే కథలో తెలుగు నేటివిటీ కోసం మార్పులు చేర్పులు చేయడం మొదలు పెట్టిన ప్రవీణ్ సత్తారు త్వరలోనే పూర్తి చేసి సినిమాని పట్టాలెక్కించడానికి రెడీ అవుతున్నాడట. ప్రవీణ్ సత్తారు ప్రస్తుతం వరుణ్ తేజ్ తో 'గాండీవధారి అర్జున' అనే స్పై థ్రిల్లర్ ని రూపొందిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ దశలో వుంది. త్వరలోనే షూటింగ్ తో పాటు పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసి ఈ మూవీని ఆగస్టులో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నారట.

# హీరోలు కమ్ విలన్లు అయ్యారే!



టాలీవుడ్ లో ఒకప్పుడు హీరో అంటే కథానాయకుడు వేశాలే వేయాలి. వేరే పాత్రల్లో అభిమానులు కూడా వాళ్లని ఊహించుకోలేకపోయేవారు. ఇప్పటికీ మెయిన్ స్ట్రీమ్ హీరోలంతా ఆ నియమం పాటించాల్సిందే. లేదంటే అభిమానులు హర్ట్ అయిపోతారు. అయితే టైర్ -3 క్యాటగిరీకి చెందిన హీరోల విషయంలో అంత ప్రభావం కనిపించదు. వాళ్లు ఎలాంటి పాత్రలు పోషించినా యాక్సప్ట్ చేయడానికి ఫ్యాన్స్ సిద్ధమే. అందులోనూ కొందరు హీరోలు...క్యారెక్టర్ ఆర్టిస్టులుగా రాణించడం పరిశ్రమలో ఆరోగ్య కరమైన వాతావరణంగా చెప్పొచ్చు. మారుతోన్న ట్రెండ్ కి తగ్గట్టు తమని తాము మలుచుకుని ప్రోజక్ట్ చేసుకుంటున్నారు. యంగ్ హీరో కార్తికేయ గుమ్మడి కొండ 'ఆర్ ఎక్స్ -100' తో హీరోగా లాంచ్ అయిన సంగతి తెలిసిందే. అటుపై రెండు..మూడు సినిమాలు హీరోగా చేసాడు. ఇప్పటికీ హీరోగా ఛాన్సులున్నప్పటికీ కార్తికేయ నటుడిగా అన్నిరకాల పాత్రలకు న్యాయం చేసుకుంటూ వెళ్తున్నాడు. వచ్చిన అవకాశాన్ని తెలివిగా సద్వినియోగం చేసుకుంటున్నాడు. 'నానీస్ గ్యాంగ్ లీడర్'..'వలిమై' లాంటి చిత్రాల్లో విలన్ పాత్రలతోనూ ప్రేక్షకుల్ని మెప్పించాడు. అలాగని హీరో అవకాశాలకు దూరం కాలేదు. ఆ రకమైన ఛాన్సులు వినియోగించుకుంటూ విలన్ పాత్రలు పోషిస్తూ పరిపూర్ణ నటుడిగా ప్రశంసలందుకుంటున్నాడు. ఇక సుమాంత్ హీరోగా ఒకప్పుడు ఓ వెలుగు వెలిగారు. భారీ బ్యాక్ గ్రౌండ్ ఉన్నా హీరోగానే కొనసాగుతాను అన్న నిబంధన తుడిచేసి నటుడిగా కొనసాగుతున్నాడు. స్టార్ హీరోల చిత్రాల్లో మంచి పాత్రలు పోషించి ఆకట్టుకుంటున్నారు. 'సీతారామం' లో బ్రేగడర్ విష్ణు శర్మ పాత్రతో తనలో కొత్త నటుడ్ని తట్టి లేపారు. ఆ పాత్రకు ప్రత్యేకమైన గుర్తింపు దక్కింది. ఇకపై సుమంత్ కోసం ఈ తరహా పాత్రలు సృష్టించాలంటే రచయితలు ఛాన్స్ తీసుకునే అవకాశం ఉంది. అలాగే సత్యదేవ్ క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా కెరీర్ ప్రారంభించి హీరోగా ప్రమోట్ అయ్యాడు. 'గాడ్ ఫాదర్' సక్సెస్ తో సత్యదేవ్ కి రీచ్ పెరిగింది. ఎలాంటి పాత్రలకైనా న్యాయం చేయగల నటుడని నమ్మకాన్ని కల్గించాడు. హీరోగా నటిస్తూనే స్టార్స్ చిత్రాల్లో విలన్ పాత్రలకు సరితూగే నటుడు. ఇక అక్కినేని కాంపౌండ్ నుంచి వచ్చిన మరో నటుడు సుశాంత్ హీరోగా ఎంట్రీ ఇచ్చినా? ఆ రకంగా బిజీ కాలేకపోయాడు. 'అల వైకుంఠపురములో' కీలక పాత్ర పోషించి ఇండస్ట్రీ ఇచ్చిన సెకెండ్ ఛాన్స్ తో షైన్ అయ్యాడు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


# సునీల్ బండి స్పీడ్ పెరుగుతోందే!



హీరో కం ఆర్టిస్ట్ సునీల్ కెరీర్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. కమెడియన్ గా కెరీర్ పీక్స్ లో ఉండగా హీరోగా అవకాశాలు రావడంతో! అక్కడా అదృష్టాన్ని పరీక్షించుకునే ప్రయత్నంచేసాడు. కానీ కమెడియన్ గా సక్సెస్ అయినంతగా హీరోగా సక్సస్ కాలేదు. కొన్ని సినిమాల్లో హీరోగా నటించినా మార్కెట్ ని క్రియేట్ చేసుకోవడంలో వైఫల్యం చెందాడు. దీంతో హీరోగా అవకాశాలు తగ్గాయి. ఈ నేపథ్యంలో కొంత గ్యాప్ ఏర్పడింది. ఇక లాభం లేదనుకున్న సునీల్ యూటర్న్ దిశగా అడుగులు వేసిన సంగతి తెలిసిందే. మళ్లీ క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా కెరీర్ మొదలు పెట్టాడు. అయితే ఈ దశలో నటుడిగా సక్సెస్ అవుతాడా? అన్న సందేహాలు తెరపైకి వచ్చాయి. కానీ వాటన్నింటిని సునీల్ పటాంచల్ చేసాడు. సెకెండ్ ఇన్నింగ్స్ లో కమెడియన్ గా కన్నా క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా సక్సెస్ అయ్యాడని చెప్పొచ్చు. త్రివిక్రమ్ లాంటి స్నేహితుడు తన కోసమంటూ కొన్ని పాత్రలు సృష్టించడంతో నటుడిగా నిరూపించుకునే అవకాశం దక్కింది. ఆ రకంగా ఇతర హీరోల చిత్రాల్లోనూ అవకాశాలు చేజిక్కించుకుంటున్నాడు. అరవింద సమేత వీర రాఘవ తర్వాత సునీల్ లైనప్ చూస్తే ఎంత బిజీగా కొనసాగుతున్నాడు అన్నది అర్ధమవుతుంది. స్టార్ హీరోలు సహా చిన్నా చితకా సినిమాల్లోనూ సునీల్ నటించాడు. గతేడాది ఏకంగా 13 సినిమాలు చేసాడు. ప్రస్తుతం ఐదు సినిమాల్లో నటిస్తున్నాడు.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989